ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# 8 నుండి దేశవ్యాప్త చేనేత, హస్తకళ ఉత్పత్తుల విక్రయం



గ్రామీణ కళాకారుల సంఘ వస్తువుల విక్రయం (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ–సరస్) అఖిల భారత డ్వాక్రా బజార్‌ను సిఎం చంద్రబాబు గుంటూరులో గురువారం ప్రారంభిస్తారని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నల్లపాడు రోడ్డులోని రెడ్డి కాలేజీ ఎదుట సరస్ ప్రదర్శన శాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, మాధవి, రామాంజనేయులుతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి 600 మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం 18వ తేదీ వరకూ ఉంటుందని చెప్పారు. మినీ భారత సమ్మేళనంగా ఇది జరుగుతుందన్నారు. దీనివల్ల ఈ ప్రాంత స్వయం సహాయక సంఘాలు దేశంలో ఇతర ప్రాంతాల్లో ఆయా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులను గురించి తెలుసుకుంటారని, విభిన్న ఆలోచనలకు నాంది అవుతుందని చెప్పారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, హస్త కళలు, చేనేతలు, ఆహార పదార్థాల రుచులను తెలుసుకొనే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వస్తారనే అంచనా ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరస్ మేళా వద్ద బస్సులు ఆగేందుకు ప్రత్యేకంగా స్టాప్ ఏర్పాటు చేయాలని, విజయవాడ, గుంటూరు, పల్నాడు బస్ డిపోల నుంచి వచ్చేవారి కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వారికి 125, ఇతర రాష్ట్రాల వారికి 125 చొప్పున ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 50 స్టాళ్లలో ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివరాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. నాలెడ్జి పెవిలియన్ ఏర్పాటు చేస్తూ ప్యాకింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెసి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, మేయర్ై.రవీంద్ర, కమిషనర్ పి.శ్రీనివాసులు, సెర్ప్ సిఇఒ వి.కరుణ, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్, జెడ్‌పి సిఇఒ జ్యోతిబసు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సారస్ జాతీయ స్థాయి కార్యక్రమం

సారస్ (SARAS - Sale of Articles of Rural Artisans Society -)సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) జాతీయ స్థాయి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. సారస్ వేదికను శుక్రవారం ఉదయం జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులిహొహొశ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సారస్ ప్రదర్శన జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో జరుగుతుంది. గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. ఏర్పాటు చేస్తున్న హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్,



చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, గాజు ఉత్పత్తుల ప్రదర్శన శాలలు., సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాల శాలలు., వెల్కమ్ లాంజ్, కంట్రోల్ రూమ్ , సాంస్కృతిక ప్రదర్శన వేదిక, చిల్డ్రన్ పార్క్ తగితర ప్రదేశాలను తనిఖీ చేశారు. సారస్ ను సందర్శించే ప్రతి ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా, సంతృప్తితో తిరిగి వెళ్ళే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మూడు వందల ప్రదర్శన శాలల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ఇందులో 150 స్టాల్ లు ఇతర రాష్ట్రాల నుండి ఏర్పాటు చేస్తుండగా, రాష్ట్రం నుండి 150 స్టాల్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సారస్ ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోందన్నారు. గుంటూరు మిరపకు ప్రసిద్ధి చెందడంతో ‘మిరప కాయ’ నే మస్కట్ గా ఎంపిక చేశామని చెప్పారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. భారత దేశ విభిన్న ఆహార పదార్థాల ఘుమ ఘుమలకు సిద్ధం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మ, డి.ఆర్.డి.ఏ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్, డి. పి.యం అశోక్, ఎల్.డి.ఎం మహిపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు నరేందర్, పంకజ్ కుమార్, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా సాంఘిక సంక్షమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ లక్ష్మ, డి.ఎస్.పి భానోదయ, పర్యాటక అధికారి రమ్య, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వైభవాన్ని కాపాడుకుందాం


గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు రెండోరోజు ఘనంగా కొనసాగాయి. సభలో ప్రసంగించిన వక్తలంతా తెలుగు భాషకు పూర్వవైభవం రావాలని, భాష వైభవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రెండో రోజు సభకు ముఖ్య అతిథిగా మారిషస్ దేశ అధ్యక్షులు ధరంబీర్ గోకుల్ సతీసమేతంగా పాల్గొన్నారు. వచ్చే జనవరిలో మారిషస్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆంధ్రా సారస్వత పరిషత్‌కు మారిషస్ దేశ అధికారులకు, అక్కడి తెలుగు సంఘాలతో ఒప్పందం చేసుకున్నట్టు శ్రీనివాస్ ప్రకటించారు. ఆది శంకరాచార్య ఉత్తరాది పీఠాధిపతి ముకుందానంద గిరి శంకరా నంద స్వామి, శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రసంగించారు. ధరంబీర్ గోకుల్ ప్రసంగాన్ని మారిషస్ దేశానికి చెందిన బృందావనం పార్థసారథి తెలుగులోకి అనువదించారు. ప్రముఖులంతా తొలుత ఎన్టీఆర్, తెలుగు తల్లి విగ్రహాలకుపుష్పాంజలి ఘటించారు. మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ మాట్లాడుతూ 2027లో తెలుగు మహాసభలు తమ దేశంలో నిర్వహిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. క్యాలెండర్ల మధ్య తేడా ఉన్నప్పటికీ సంస్కృతీ సంప్రదాయాల మధ్య వ్యత్యాసం లేదని, రెండు దేశాల మధ్య అనుసంధానంగా ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు భాషా సంస్కృతి ప్రపంచానికే వారధిగా నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడుతున్నారని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఇతర దేశాల్లో ఉండేవారే మన పండుగలను ఘనంగా చేసుకుంటున్నారని మన తెలుగు రాష్ట్రంలోని వారే మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగాది, దసరా, సంక్రాంతి పండుగలను ఘనంగా జరుపుకోలేక పోతున్నామని, కొత్త సంవత్సర వేడుకలను మాత్రం రాత్రంతా ఘనంగా జరుపుకున్నారని అన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మారిషస్ దేశం పుష్పాంజలి ఘటించారు. మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ మాట్లాడుతూ 2027లో తెలుగు మహాసభలు తమ దేశంలో నిర్వహిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. క్యాలెండర్ల మధ్య తేడా ఉన్నప్పటికీ సంస్కృతీ

సంప్రదాయాల మధ్య వ్యత్యాసం లేదని, రెండు దేశాల మధ్య అనుసంధానంగా ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు భాషా సంస్కృతి ప్రపంచానికే వారధిగా నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడుతున్నారని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఇతర దేశాల్లో ఉండేవారే మన పండుగలను ఘనంగా చేసుకుంటున్నారని మన తెలుగు రాష్ట్రంలోని వారే మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగాది, దసరా, సంక్రాంతి పండుగలను ఘనంగా జరుపుకోలేక పోతున్నామని, కొత్త సంవత్సర వేడుకలను మాత్రం రాత్రంతా ఘనంగా జరుపుకున్నారని అన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మారిషస్ దేశం అద్భుతంగా అభివృద్ధి చెందటానికి అక్కడి తెలుగువారే కారణమన్నారు. అక్కడ ప్రపంచ తెలుగు మహాసభలు రెండు సార్లు



జరిగాయన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఏడువేల భాషల్లో అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానంలో ఉందని తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాతృ భూమి, మాతృభాష, మాతృ మమకారాన్ని కలిపే మధురమైన భాష తెలుగు భాష అని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వంలా నిలిచే మారిషస్ దేశంలో తెలుగు సంప్రదాయాలకు అధిక పాధాన్యం ఉందన్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన సభలో త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, శత సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ, కర్నాటక మాజీ స్పీకర్ రమేష్‌కుమార్, పొడపాటి తేజస్వినీ ప్రసంగించారు.

# అనుభవం కలిగిన ముఖ్యమంత్రులు ఫ్రీ పథకాలు రద్దు చేయాలి : వెంకయ్యనాయుడు



అనుభవం కలిగిన ముఖ్యమంత్రులు ఫ్రీ పథకాలు రద్దు చేయాలని మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలంలో పుల్లడీగుంట లో సోమవారం నిర్వహించిన రైతు నేస్తం దశమ వార్షిక వేడుకలో ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ా. ప్రజలకు పని చేసుకునే వారికి ప్రోత్సాహం కల్పించాలి అంటే ఫ్రీ అనేదు రద్దు చేయాలలనీ, చదువు వైద్యం అనేవి మాత్రమే ఫ్రీ గా ఇవ్వాలి అని అన్నారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రులు కూడా ఫ్రీ అంటున్నారు అని అసహనాన్ని వ్యక్తం చేశారు. ఆదాయం లేక రాష్ట్రాలు అప్పులు పాలవుతున్నాయనీ. అప్పులు అన్ని ఎవరు తీర్చాలి అని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పరవపు వెంకయ్య నాయుడు ప్రశ్నించారు. ఫ్రీ ఇచ్చే అనుచితమైన పథకాలు రద్దు చేయాలి అని సూచించారు. ఫ్రీ ఇస్తామంటే ఎవరు కూడా కాదనలేరు కాబట్టి అప్పులు చేసి ప్రజలకు ఫ్రీ ఇవ్వకూడదు అని సూచించారు.

# మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ



మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి... ఆ కార్యక్రమం అనంతరం మారిషన్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ కు వివరించారు. ఈ సందర్భంగా మారిషస్ లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. గతంలో మారిషస్ లో సీఎం చంద్రబాబు పర్యటించిన రోజులను ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ గుర్తు చేసుకున్నారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు మారిషస్ అధ్యక్షుడు ఏపీలో పర్యటిస్తున్నారు.

# ముగిసిన ప్రపంచ తెలుగు మహాసభలు

సినీ సంగీత దర్శకుడు ఆర్పి పట్నాయక్‌కు పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న జస్టిస్ ఎన్‌వి రమణ గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు సోమవారం రాత్రి ముగిశాయి. నందమూరి తారక రామారావు ప్రధాన వేదికగా ఈ సభలు జరిగాయి. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మూడ్రోజులపాటూ పూర్తి స్థాయిలో భాగస్వామ్యులయ్యారు. తొలి రోజు మహాసభలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడిగంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజి, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు జ్యోతి ప్రజల్వనతో ప్రారంభించారు. బాలసాహిత్య సదస్సు, వైజ్ఞానిక సాహిత్య సదస్సు, నవలా కథ సాహిత్య సదస్సు, నాటక రంగ సాహిత్య సదస్సు, అష్టావదానం, నూతన సాహిత్య ప్రక్రియల సదస్సు, తెలుగు గజల్ సదస్సు నిర్వహించారు. సాయంత్రం కవులు, సాహితీవేత్తలు, కళాకారులకు ఆంధ్ర శ్రీ-పూర్ణకుంభ పురస్కారాల సభ జరిగింది. సభలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రరారు తదితరులు పాల్గొన్నారు.



రెండోరోజైన ఆదివారం తెలుగు వెలుగుల సభ నిర్వహించగా మారిషస్ దేశాధ్యక్షులు ధరమ్‌బీర్ గోకుల్, శంకరాచార్య పీఠాధిపతం ఉత్తరాధికారి చైతన్య ముకుందానందాగిరి శంకరాచార్య, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం తెలుగు వైభవ సభలో త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక మండలి చైర్మన్ తేజస్విని పొడపాటి, పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రసంగించారు. రెండు రోజు వేర్వేరు వేదికలపై అవధాన సాహితీ సదస్సు, భక్తి సాహిత్య సదస్సు, చలనచిత్ర సాహితీ సదస్సు, హాస్య వ్యంగ సాహిత్య సదస్సు, ప్రభుత్వ రంగ సంస్థలలో తెలుగు వికాసం, రాష్ట్రేతర తెలుగు సంఘాల సదస్సు, అష్టావదానం నిర్వహించారు. మూడోరోజైన సోమవారం ఉదయం ఆంధ్రమేవ జయతే సభ నిర్వహించగా సిఎం చంద్రబాబు, గోవా గవర్నర్ పూసపాటి అశోకగజపతి రాజు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, హైకోర్టు రిటైర్డు జడ్జి బి.శివశంకరరావు హాజరయ్యారు.

సాయంత్రం సభలో మన భాష తెలుగు భాష, అమృత భాష సభ నిర్వహించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సినీనటులు సాయికుమార్, నాగూర్‌బాబు, సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్ హాజరయ్యారు. తరువాత సమాపనోత్సవ సభ నిర్వహించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణమోహన్, అధికార సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమరావు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి తదితరులు ప్రసంగించారు. జానపద సాహితీసదస్సు, తెలుగు పండితులు, అధ్యాపకుల సదస్సు, వచన కవితా సాహితీ సదస్సు, ప్రవాసాంధ్రుల సదస్సు, తెలుగు భాష సేవా గోష్టి నిర్వహించారు.

# అద్భుతం.. పోలవరం.. లేటెస్ట్ డ్రోన్

పోలవరం ఆంధ్రప్రదేశ్ రైతులు, ప్రజల దశాబ్దాల కల. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి జలాలను ఒడిసిపట్టేందుకు తలపెట్టిన ప్రాజెక్టు ఇది. ఏపీ జీవనాడిగా నిలిచే జాతీయ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంది. తాజా డ్రోన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ దృశ్యాలు ప్రాజెక్టు పురోగతిని, భవిష్యత్ ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి.

**ప్రాజెక్టు పురోగతి..**

లేటెస్ట్ డ్రోన్ షాట్‌లు ప్రధాన డ్యామ్, స్పిల్‌వేలు, కాలువల నిర్మాణాన్ని ప్రదర్శిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం 9 నెలల్లో 6.11% పనులు పూర్తి చేసింది. భూసేకరణలో 3.80%, పునరావాసంలో 2.56% పురోగతి కనిపిస్తోంది. డ్రోన్ వీడియోల్లో కాఫర్ డ్యామ్, డయాఫ్రామ్ వాల్స్ మెరుగుపడిన రూపం కనిపిస్తుంది.

**ప్రాజెక్టు విశేషాలు..**

పోలవరం గోదావరిపై ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు సాగునీరు, తాగునీరు, పరిశ్రమలకు నీళు అందిస్తుంది. 814 మిలియన్ క్యూసెక్స్ నీటి నిల్వ సామర్థ్యం, విద్యుత్ ఉత్పత్తి, జలరవాణాలు, చేపల



పెంపకం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. మొత్తం ఖర్చు రూ.62,436 కోట్లుగా అంచనా.

**నిర్మాణంలో వేగం..**

గత 5 ఏళ్లలో 11.58% మాత్రమే పనులు జరిగాయి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో సగంపైగా పూర్తి చేసింది. కేంద్రం రూ.23,658 కోట్లు ఇచ్చి మొత్తం రూ.30,436 కోట్లకు ఇంకా రూ.6,645 కోట్లు ఇవ్వాలి. అడ్వాన్స్ నిధులతో పనులు వేగవంతమవుతున్నాయి.డ్రోన్ దృశ్యాలు ప్రాజెక్టు వేగాన్ని చూపిస్తున్నాయి. అయితే పునరావాసం, భూసేకరణ సవాళ్లు ఇంకా ఉన్నాయి. తెలంగాణ పోలవరం-ఉనల్లమలసాగర్ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పూర్తి అయితే రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ మార్పు తీసుకొస్తుంది. డెడ్‌లైన్‌లు కట్టుబడి పనులు చేస్తే 2027 నాటికి పూర్తి అవుతుందని అధికారులు చెబుతున్నారు.

# రోజా మారదు.. మారాల్సింది కూటమి ప్రభుత్వమే!

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. ఎలాగూ చంద్రబాబు ఓడిపోతే తామే గెలుస్తాం అన్న ధీమా వారిలో ఉంది. అందుకే ఏది పడితే అది మాట్లాడేస్తున్నారు. గతంలో కూడా అధికారంలో ఉన్న వైసీపీని ప్రజలు ఓడించలేదు. వారి తప్పిదాలే వారిని ఓడించాయి. వారు అధికారంలో ఉన్నప్పుడు వాడిన భాష గురించి ప్రజలకు తెలుసు. వారికి చిరాకు వేసింది. అందుకే దరిదాపుల్లో కూడా రాకుండా ఓడించారు. కానీ ఎందుకో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్దగా భయపడడం లేదని అర్థమవుతోంది. ప్రజలను వారు చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. పార్టీ ఉంటే చాలు వారే గెలిపిస్తారులే అనే ధీమాతో ఉన్నారు. అయితే కొంతమంది నేతల భాష మితిమీరుతోంది. ముఖ్యంగా మాజీ మంత్రి రోజా మళ్లీ లైన్ లోకి వచ్చారు. మంగళవారం తన భాషలోకి



వచ్చేసారు. పోలీసులను నీళ్లు లేని బావిలో దూకండి అంటూ సూచించారు. సీఎం చంద్రబాబును గాడు అంటూ సంబోధించారు. పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అయితే రోజా మాట్లాడే మాటలు కంటే ఆమె చూపించే హావభావాలు

అభ్యంతరకరంగా ఉన్నాయి. –ఆమె వైఖరి అంతే.. అయితే ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి అధికార పక్షన్ని విమర్శించాలి. కానీ ఇదే రోజా లాంటి వారి వ్యాఖ్యల వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి మానసిక ఆనందాన్ని ఇచ్చేందుకు వ్యాఖ్యలు చేసి ఉంటారని అందరూ అంచనా వేశారు. కానీ ఆమె సహజ శైలి అంతే అనిపిస్తోంది. అసభ్య వ్యాఖ్యలతో తనదైన మార్క్ చూపిస్తున్నారు. మరోవైపు నోటికి తాళం వేసుకున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ లాంటి వారు సైతం మళ్లీ తెరపైకి వస్తారని రోజా లాంటివారు సంకేతాలు ఇస్తున్నారు.

**– కలిసి వస్తున్న కూటమి ఆలోచన..**

అయితే కూటమి ప్రభుత్వం కొన్ని రకాల పాలసీలను పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. మహిళా నేతల విషయంలో ఇబ్బంది పెట్టకూడదని భావిస్తోంది. చంద్రబాబు ఈ విషయంలో మంచిగానే ఆలోచన చేస్తున్నారని పేర్ని నాని లాంటి నేత వ్యాఖ్యానించారు అంటే వైసీపీకి దీనిపై సమాచారం ఉంది. అయితే తమపై చర్యలు ఉండవని రెచ్చిపోతున్నారు రోజా. పాత పరిస్థితి మాదిరిగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. విడదల రజిని అయితే మాకంటూ ఒక ఛాన్స్ వస్తుంది కదా అంటూ హెచ్చరిస్తున్నారు. రోజా మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవినీతి గురించి ప్రభుత్వం వద్ద సంపూర్ణమైన సమాచారం ఉంది. తిరుమల టిక్కెట్లను అమ్ముకున్న వైనం దగ్గర నుంచి.. మంత్రిగా తన శాఖలో ఆడుదాం ఆంధ్ర పేరుతో సంపాదించుకున్న సొమ్ముల వరకు అన్ని లెక్క తీసి పెట్టారు. విజిలెన్స్ రిపోర్టు డిజిపి వద్దకు ఎప్పుడో చేరింది. కానీ ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించకపోవడంతోనే ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది.

– అది అలుసే..

నన్ను ఎవడు ఏం చేస్తాడు.. చేయగలడా? అని నిస్సిగ్గుగా ప్రశ్నించే తత్వం రోజాది. కచ్చితంగా ఆమె ప్రభుత్వ ఉదా సీనతను అలుసుగా తీసుకుంటారు. అందుకే ఇప్పుడు రెచ్చిపోతున్నారు రోజా. ఎంత రాజకీయ అవినీతికి పాల్పడ్డ.. మహిళా నేతలను అరెస్టు చేయవద్దని చంద్రబాబు భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అదే రోజా రెచ్చిపోవడానికి కారణం అవుతుంది. అయితే ఇదే ఉదాసీనతను ఆసరాగా తీసుకుని కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ దూకుడు కనబరిస్తే మాత్రం అది అంతిమంగా కూటమికే ఇబ్బందికరం. ఇప్పటికే ప్రజలు ఇంత ఘోరంగా తిరస్కరించినప్పుడు కూడా రప్పా రప్పా హెచ్చరికలు చేస్తున్నారంటే వారికి సరైన ట్రీట్మెంట్ తగలడం లేదు. అందుకే గట్టి చర్యలే తీసుకోవాలని టిడిపి క్యాడర్ కోరుతోంది.

# కోర్టుకు లోకేష్.. జగన్ కు మాత్రం మినహాయింపులు



వైయస్సార్ కాంగ్రెస్ రాజకీయం వేరేలా ఉండేది. పాలనా వ్యవస్థలో న్యాయస్థానాల జోక్యాన్ని ఆ పార్టీ నేతలు ప్రశ్నించే దాకా పరిస్థితి వచ్చింది. చివరకు ఆ పార్టీ సోషల్ మీడియా కాలకేయ సైన్యం న్యాయమూర్తులను కించపరిచే స్థితికి చేరుకున్నారు. అలా చాలామంది అరెస్టయ్యారు కూడా. అయితే అప్పట్లో పాలనా వ్యవస్థ పై న్యాయవ్యవస్థ జోక్యం ఏమిటని రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఒక నేత అప్పట్లో ప్రశ్నించారు అంటే ఏ స్థాయికి దిగజారారో అర్థం అవుతుంది. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఉన్నప్పుడు రాజ్యాంగ వ్యవస్థలకు గౌరవం ఇవ్వాలి. కేవలం ప్రజా జీవితం అనేది ప్రజలు ఇచ్చే తీర్పు పట్టి ఉంటుంది. రాజకీయ జీవితానికి ఆయుష్షు తక్కువ. అది కూడా ప్రజల చేతుల్లోనే ఉంటుంది. స్వల్ప కాలమే ఉంటుంది. అయితే ఈ విషయంలో తాను అతీతుడిని అని భావించారు జగన్మోహన్ రెడ్డి.

**– రాజ్యాంగ వ్యవస్థలకు..**

అయితే ఎక్కడ రాజ్యాంగ వ్యవస్థలు గౌరవించబడతాయో అక్కడ ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది.. ఆ ఛాన్స్ ఇవ్వదలుచుకోలేదు జగన్మోహన్ రెడ్డి . రాజ్యాంగ వ్యవస్థలతోనే ఒక ఆట ఆడుకున్నారు. చివరకు 12 సంవత్సరాల పాటు బెయిల్ పై బయట ఉన్న ఆయన కోర్టు మెట్లు ఎక్కకుండా.. విచారణలకు హాజరు కాకుండా ఎన్నో రకాల మినహాయింపులు

దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు నారా లోకేష్ అందుకు విరుద్ధంగా వ్యవహరించి శభాష్

అనిపించుకుంటున్నారు. లోకేష్ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ సాక్షి చాలా రకాల కథనాలు ప్రచురించింది. అయితే తనపై తప్పుడు కథనాలు ప్రచురించిన సాక్షిపై ఏళ్ల తరబడి న్యాయ పోరాటం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. విశాఖలోని జిల్లా కోర్టుకు క్రమం తప్పకుండా విచారణలకు హాజరవుతున్నారు. ఒక సామాన్య పౌరుడిలా న్యాయం కోసం వేచి చూడడం వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది.

**–బాధితుడుగా ఉన్న కేసులో సైతం..**

అయితే న్యాయవ్యవస్థల విషయంలో జగన్మోహన్ రెడ్డి దృక్పథంలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. తనపై ఉన్న అక్రమాస్తుల కేసులు కావచ్చు.. లేకుంటే తాను బాధితుడిగా ఉన్న కోడి కత్తి కేసు కావచ్చు. కోర్టుకు హాజరు కావడానికి ఆయన ఎప్పుడూ విముక్తిత చూపుతూనే ఉన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భద్రతా కారణాలు, పాలనాపరమైన బిజీ అని చెప్పి మినహాయింపులు ఇప్పించుకున్నారు. తన హయాంలోనే రోజుల

తరబడి కోడి కత్తి విచారణ జరగకుండా అడ్డుకున్నారన్న విమర్శ ఆయనపై ఉంది. సంచలనం సృష్టించిన ఈ కేసులో జగన్ బాధితుడు. కానీ సాక్ష్యం చెప్పడానికి కోర్టుకు మాత్రం ఒక్కసారి కూడా హాజరు కాలేదు. బాధితుడుగా ఉంటూ కోర్టు విచారణకు రాకపోవడాన్ని ఏమనాలి? న్యాయవ్యవస్థను గౌరవించేవారు తప్పనిసరిగా సత్వర న్యాయం కోసం కోర్టుకు హాజరవుతారు. సహకారం అందిస్తారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. ఒక బాధ్యతాయుతమైన నాయకుడికి ఉండకూడని లక్షణం అది.

**– న్యాయ పోరాటం..**

కొద్దిరోజుల కిందట సాక్ష మీడియా లోకేష్ పై ఒక నిరాధారమైన కథనం ప్రచురించింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను లోకేష్ ప్రెస్ మీట్ పెట్టి ఖండించి వదిలేయలేదు. తనపై తప్పుడు వార్త రాసిన పత్రికను న్యాయస్థానంలో నిలదీశారు. ఇందుకోసం తనకు ఉన్న అమూల్యమైన సమయాన్ని సైతం కోర్టుకు కేటాయిస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకు పోతుందని నమ్మడమే కాదు.. ఆ ప్రక్రియలో తాను కూడా భాగస్వామ్యం అవుతున్నారు. అయితే ఈ విషయంలో మాత్రం జగన్మోహన్ రెడ్డికి, లోకేష్ కు స్పష్టమైన తేడా కనిపిస్తోంది.

# ఎలాన్ మస్క్‌కు గడ్డి పెట్టిన టీమ్ ఇండియా మహిళా క్రికెటర్




సోషల్ మీడియా.. అనేది మనిషి జీవితంలో ఊహించని మార్పులకు కారణమవుతోంది. సోషల్ మీడియా ఆధారంగా మనిషి జీవితం అనేక రకాల మలుపులకు గురవుతోంది. సాధారణ ప్రజల నుంచి మొదలుపెడితే సెలబ్రిటీల వరకు అందరూ సోషల్ మీడియాను నేటి కాలంలో ఫాలో అవుతున్నారు. ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే సోషల్ మీడియా చుట్టూ పరిభ్రమిస్తున్నారు. సోషల్ మీడియాలో కార్పొరేట్ కంపెనీల హవా కొనసాగుతూ ఉంటుంది. సోషల్ మీడియా కేంద్రంగా లక్షల కోట్ల వ్యాపారాలు జరుగుతూ ఉంటాయి. మొదట్లో మెటా, ఆల్ఫాబెట్ కంపెనీలు మాత్రమే ఇందులో ఉండేవి. ఎప్పుడైతే ట్విట్టర్ లాంటి సోషల్ మీడియా సంస్థను ఎలాన్ మస్క్ లాంటి వ్యక్తి కొనుగోలు చేశాడో.. అప్పుడే పరిస్థితి మారిపోయింది. డబ్బు కోసం నానా గడ్డి తినే మస్క్.. ట్విట్టర్ విషయంలో కూడా అలానే వ్యవహరిస్తున్నాడు. మిగతా సంస్థలకు పోటీగా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ట్విట్టర్ లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్ ను అందుబాటులోకి తీసుకొచ్చాడు. అయితే ఇటీవల గ్రోక్ ద్వారా అశ్లీల కంటెంట్ వ్యాప్తిలోకి వస్తోందని ఆరోపణలు వినిపించాయి. ఏకంగా సుప్రీంకోర్టు, భారత ప్రభుత్వం కూడా గ్రోక్ మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇప్పటికే గ్రోక్ ను ఉపయోగించి అసభ్య, అశ్లీల, చట్ట విరుద్ధమైన కంటెంట్ సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మస్క్ స్పందించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అంతేకాదు ఈ చాట్ బాట్ ను ఉపయోగించి సృష్టిస్తున్న కంటెంట్ మొత్తాన్ని తొలగించాలని ఇండియన్ ఎలక్ట్రానిక్ ఐటీ మినిస్ట్రీ ఎక్స్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఇటీవల మహిళలు వన్డే వరల్డ్ కప్ లో సత్తా చూపించిన స్టార్ బ్యాటర్ ప్రతీక రావల్ ఫోటోలను కొంతమంది ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీనిపై ఆమె మండిపడ్డారు గ్రోక్ మీద సీరియస్ అయ్యారు. “అసలు ఇదంతా ఎలా జరుగుతుందో అర్థం కావడం లేదు. నా ఫోటోలను ఎడిట్ చేయడానికి గ్రోక్ కు ఎటువంటి అధికారం లేదు. ఒకవేళ నా ఫోటోలను ఎడిట్ చేయాలని ఎవరైనా అడిగితే మొహమాటం లేకుండా తిరస్కరించాలని” ఎక్స్ వేదికగా ఆమె పోస్ట్ చేశారు. అంతేకాదు, ఇటీవల పరిణామాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# 28వ డివిజన్ లో అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన!...

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి కృషితో 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో మంజూరు అయ్యిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్

(యూపీహెచ్) నిర్మాణానికి గౌరవ కేంద్ర మంత్రివర్యులు గుంటూరు ఎంపీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ , ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర , డిప్యూటీ మేయర్ షేక్ సజీల ,డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అర్బన్ ప్రాంతంలో ప్రస్తుతం 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ, వేగంగా విస్తరిస్తున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని మూడు యూపీహెచ్సీలు అవసరమని తాము ప్రభుత్వాన్ని కోరినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ నెలలో సంబంధిత అధికారులకు, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కృష్ణబాబు కి ప్రతిపాదనలు అందజేశామని చెప్పారు. అలాగే నియోజకవర్గంలోని మూడు ప్రాంతాల్లో యూపీహెచ్సీలు పూర్తిగా శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని కోరగా, కొత్త యూపీహెచ్సీలకు ప్రస్తుతం నిధులు సాధ్యం కాకపోయినా, శిధిలావస్థలో ఉన్న కేంద్రాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేస్తామని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఆ ప్రతిపాదనల ఫలితంగానే 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కింద ప్రధాని యోజన ద్వారా రూ. 1 కోటి గ్రాంట్ మంజూరైందని చెప్పారు. ఈ నిధులను ఎన్జీవో కాలనీలో ఉన్న పాత యూపీహెచ్సీ మరమ్మత్తులకు వినియోగించాలా లేదా కొత్తగా నిర్మించాలా అన్న అంశాన్ని పరిశీలించి, పాత భవనం పక్కనే సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న స్థలంలో కొత్త యూపీహెచ్సీ నిర్మాణం చేయాలని నిర్ణయించామని వివరించారు ఎన్జీవో కాలనీలో ఉన్న పాత యూపీహెచ్సీ తీవ్రంగా శిధిలావస్థలో ఉండటం, వర్షాకాలంలో నీటమునగడం, టైల్స్ కుంగిపోవడం, బాత్రూములు, తాగునీటి



మోటర్లు సరిగా పని చేయకపోవడం వంటి సమస్యలను డివిజన్ ప్రెసిడెంట్ అప్పారావు యాదవ్, పలుమార్లు తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అప్పారావు యాదవ్, స్వయంగా తన ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తులు చేయించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూపీహెచ్సీ ద్వారా ఎన్జీవో కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య సేవలు పొందుతున్నారని, ఇక్కడ సమర్థవంతమైన డాక్టర్లు, చికిత్స, మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం గర్వకారణమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇలాంటి కేంద్రాలను మరింత మెరుగుపరచి ప్రజలకు దగ్గర చేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, సత్యకుమార్ యాదవ్, సంబంధిత అధికారులు, కమిషనర్, మేయర్, కలెక్టర్‌తో పాటు, ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌కు కీలకంగా సహకరించిన కేంద్ర మంత్రి, ఎంపీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారికి, కూటమి నాయకులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ సందర్భంగా తెలిపారు.

# రైతులకు అండగా నిలుద్దాం

-ఎమ్మెల్యే నసీర్ ను కలిసిన కుర్రా అప్పారావు
- ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
- రైతులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని వెల్లడి.

మిర్చి యార్డు చైర్మన్ గా నియమితులమైన కుర్రా అప్పారావు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ ఇస్ కమిటీ చైర్మన్ నసీఎ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయానికి వెళ్లిన మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావుకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అత్యంత పెద్దదైన మిర్చి యార్డుకు ఎంతో ఘనత ఉందని చెప్పారు. మిర్చి యార్డు ప్రతిష్టను పెంచుతూ రైతులకు ప్రభుత్వ సేవలను దరికి చేర్చాలని సూచించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు. మిర్చి యార్డు ద్వారా రైతులకు సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. మిర్చి యార్డు కమిటీ సభ్యులను, వ్యాపారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. గుంటూరు మిర్చి యార్డు ద్వారా వందల మంది కార్మికులు జీవనాధారం కలిగి ఉంటారని, వారందరికీ తగిన సదుపాయాలు కల్పించడంలో అప్రమత్తతగా ఉండాలని చెప్పారు. రైతులకు అందే సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటామని, రైతులకు ఎలాంటి అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పెదకాకాని మండలంలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన- ఎం. ఏ. ఓ. రమణ కుమార్!....



పెదకాకాని :-సోమవారం పెద్దకాకాని మండలంలోని వెనిగండ్ల,తక్కెలపాడు మరియు ఉప్పలపాడు గ్రామాలలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ అధికారి కే రమణకుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో యూరియా యొక్క నిల్వలు మరియు వాటి అమ్ముదల మరియు ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయునప్పుడు వెనిగండ్ల, గ్రామంలో రెండు దుకాణాలలో సరియైన అనుమతి పత్రాలు మరియు బిల్లులు లేకపోవటం వలన 4.35 మెట్రిట్టనుల ఎరువులను అమ్మకాలు నిలిపివేయడం జరిగినది . ఈ ఎరువులు యొక్క విలువ 1,40,000 ఇంకను మండలంలో ఎవరైనా అధిక రేట్లు అ మ్మినచో, సరైన పత్రాలు లేకుండా ఎరువులు అమ్మినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై పట్టిష్ట చర్యలు చేపట్టండి - ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్!....

డ్రగ్స్ పై యువతను చైతన్యం చేయండి -అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపండి -పోలీసు అధికారుల సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్. గుంటూరు నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులతో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారుఅబశ్రీశ్రీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు బస్టాండ్ వద్ద ప్రైవేట్ బస్సుల కారణంగా కలిగే ట్రాఫిక్ ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దీని కోసం నగరంలో అనువైన ప్రదేశంలో ప్రైవేట్ బస్సుల కోసం



బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ముగ్గురు ఎస్సైలతో కమిటీని ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు కమిటీగా ఏర్పడి బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గుంటూరు నగరంలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీసు అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అభినందించారు. గుంటూరు నగరంలో ఎక్కడా గంజాయి మాట వినిపించకూడదన్నారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై ఎప్పటికప్పుడు యువతను చైతన్యం చేయాలని సూచించారుఅబశ్రీ. గుంటూరు నగరంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడకి ప్రత్యేక చొరవ తీసుకోవాలని, దీని కోసం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి- మేయర్- కమిషనర్!....

గుంటూరు న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29 : గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం దయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవుతాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 12 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. దయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.




అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి గత వారం అందిన ఫిర్యాదులు పరిష్కార నివేదికతో అధికారులు హాజరుకవాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 31 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం 1, పరిపాలన విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబమూ బీమా పరిధిలోకి రావాలి

పల్నాడు:- ప్రతి కుటుంబం జీవిత, ప్రమాద బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. అభ్యుదయం కార్యక్రమంపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాల పరిధిలో లేని పేదలను గుర్తించే ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలానికి ఒక క్లస్టర్ విధానంలో ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యాపార అవకాశాలను ప్రోత్సహిస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. వెల్దుర్తి, నకరికల్లు మండలాలలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలున్న చెంచు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని తయారు చేసేలా వెండర్లను ఎంపిక చేశామని, విద్యుత్ సరఫరా ఇబ్బందులున్న ప్రాంతాలలో సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, డ్వామా పీడీలు ఝాన్సీరాణి, ఉమాదేవి, సిద్ధలింగమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు, ఎల్.డి.ఎం రామ్‌ప్రసాద్, జిల్లా జిఎస్.డబ్ల్యూఎస్ అధికారి వెంకటరెడ్డి, గబ్రు నాయక్, రాజగోపాల్ పాల్గొన్నారు.రెవెన్యూ క్లినిక్‌లను సమర్థవంతంగా నిర్వహించాలి :జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్‌ల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్



ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల నిర్వహణ మెరుగుపరచండి గ్రామ, వార్డు సచివాలయాల నిర్వహణ మెరుగు పరిచేందుకు కృషి చేయాలని నూతనంగా నియమితులైన డిప్యూటీ డిఎంపిడిఒలను కలెక్టర్ ఆదేశించారు. వీరితో కలెక్టరేట్‌లో తొలిసారిగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కుటుంబ సర్వే, ఇకెవైసి, వాట్సప్ గవర్నెన్స్ వంటి సర్వేలు ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చేపడుతున్నారన్నారు. మండల స్థాయి, మున్సిపాలిటీల స్థాయిల్లో సర్వేలు, ప్రభుత్వ పథకాల అమలుపై డిప్యూటీ డిఎంపిడిఒ పర్యవేక్షణ ఉంటుందన్నారు. నేరుగా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలు అందించే వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం వాట్సాప్ గవర్నెన్స్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పేద విద్యార్థులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.గ్రీవెన్స్ అర్జీలు సకాలంలో పరిష్కరించాలి :గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్‌లో 135 అర్జీలను స్వీకరించిన కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం పర్యవేక్షించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఎలను పరిష్కరించాలని, తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపాలని చెప్పారు. అర్హులైన వికలాంగులకు పూర్తిగా పింఛన్లు అందిస్తామని, వైద్య బృందాల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పారదర్శకంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

# వచ్చే ఎన్నికల్లో ఆ ఎంపీ సీటు ఆయనదేనట!

ఏపీలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలన పూర్తి చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే ప్రజల్లోకి వస్తోంది. కానీ కూటమిసైతం వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున అభ్యర్థుల మార్పు ఉంటుందన్న సంకేతాలు వస్తున్నాయి. పొత్తుల్లో కుదిరిన సీట్లు కూడా మారుతాయి అన్న ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కూటమి అభ్యర్థులు మారుతారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



ప్రధానంగా అనకాపల్లి పార్లమెంట్ స్థానంలో ఈసారి జనసేన పోటీ చేస్తుందన్న ప్రచారం తెగ నడుస్తోంది. గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి మెగా బ్రదర్ నాగబాబు పోటీ చేస్తారని హడావిడి నడిచింది. అందుకు తగ్గట్టుగానే ఆయన ఇదే పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని ఎలమంచిలిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నం చేశారు. కానీ చివరి నిమిషంలో ఆ సీటును బిజెపికి కేటాయించడంతో నాగబాబు తన ఆలోచనను

విరమించుకున్నారు. పొలిటికల్ గా హాట్ నియోజకవర్గం ఉత్తరాంధ్రలో అనకాపల్లి పార్లమెంటు స్థానం హాట్ సీటు. అక్కడ నుంచి గెలవాలంటే తప్పకుండా కుల సమీకరణ ఉంటుంది. ఆ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో వెలమలతో పాటు కాపులు అధికం. ఆపై గవర, యాదవ సామాజిక వర్గాలు సైతం ప్రభావం చూపుతాయి. అయితే 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేయాలని భావించారు నాగబాబు. అంతకు ముందు ఎన్నికల్లో నరసాపురం నుంచి పోటీకి దిగారు. కానీ ఓడిపోయారు. ఎంపీగా ఢిల్లీ వెళ్లాలన్నది నాగబాబు ఆలోచన. ఆ ఆలోచనతోనే ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో కాపులు ఎక్కువ కాబట్టి.. నాగబాబు ఆ ప్రయత్నంలో ఉండేవారు. కానీ సీఎం రమేష్ బీజేపీ కీలక నేతగా మారారు. మొన్నటి పొత్తులో కీలకంగా వ్యవహరించారు. అందుకే కడప జిల్లాకు చెందిన ఆయనను అనకాపల్లికి తెప్పించి మరీ పోటీ చేయించారు. ఒక్క అనకాపల్లి మాత్రమే కాదు ఉత్తరాంధ్రలో ఆర్థిక బాధ్యతలు కూడా చూశారట సీఎం రమేష్. అప్పటికే సిట్టింగ్ మంత్రిగా ఉన్న ముత్యాల నాయుడును ఓడించి జైంట్ కిల్లర్ గా నిలిచారు సీఎం రమేష్.

**ఎట్టకేలకు ఫుల్ క్లారిటీ.**

అయితే వచ్చే ఎన్నికల్లో సీఎం రమేష్ ను ( జవీ ఞఎవంప్త్ర)మార్చుతారని ప్రచారం జరుగుతోంది. పొత్తులో భాగంగా మూడు పార్టీల మధ్య సీట్లు మారుతాయి అని కూడా టాక్ నడుస్తోంది. అనకాపల్లి ఎంపీగా మెగా బ్రదర్ నాగబాబు కానీ.. ఆ కుటుంబం నుంచి మరొకరు కానీ పోటీ చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు ఎంపీ సీఎం రమేష్. ఎట్టి పరిస్థితుల్లో మార్పు ఉండదని.. అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి మరోసారి తానే పోటీ చేస్తానని స్పష్టత ఇచ్చారు. అటువంటి ప్రచారాన్ని నమ్మవద్దని కూడా సూచించారు. ఇదంతా కూటమి ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారంగా తేల్చేశారు. మొత్తానికి అయితే అనకాపల్లి నుంచి మరోసారి సీఎం రమేష్ ఉంటారని తేలిపోయింది. ఇకనైనా దుష్ప్రచారానికి చెక్ పడుతుందా? లేదా? అన్నది చూడాలి

# తాడేపల్లి నుంచి ఆ పెద్ద నేత ఔట్?!



రాజకీయాల్లో జూనియర్లు రావాలి. సీనియర్లు సేవలందించాలి. విలువైన సలహాలతో తాము ఉన్న రాజకీయ పార్టీలకు ప్రయోజనం చేకూర్చాలి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తన పార్టీ ఆవిర్భావం నుంచి సీనియర్లను పక్కన పెట్టేశారు. కేవలం జూనియర్లతోనే కథ నడిపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక కార్పొరేట్ సంస్థ తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నడిపించారు జగన్మోహన్ రెడ్డి. తన దగ్గర చార్టెడ్ అకౌంటెంట్గా పనిచేసిన విజయసాయిరెడ్డిని, ఎక్కడో సాక్షిలో ఎడిటోరియల్ డైరెక్టర్ గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని తీసుకువచ్చి పార్టీతో పాటు అనుబంధ విభాగాలను అప్పగించారు. ప్రశాంత్ కిషోర్ లాంటి వ్యూహకర్తను తెచ్చి పక్కన పెట్టుకున్నారు. అయితే ప్రజల్లో సెంటిమెంట్ ఉన్నంతవరకు జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా చెల్లింది. కానీ ఎప్పుడైతే ప్రజలకు జగన్మోహన్ రెడ్డి పాలన తెలిసిందో అప్పటినుంచి వారి నుంచి మిశ్రమ స్పందన కనిపించింది. చివరకు ఓటమి ఎదురు కావడంతో.. సీనియర్ల ప్రాధాన్యత తెలిసింది జగన్మోహన్ రెడ్డికి.

**సొంత వారికి ఆ అవకాశం..**

అయితే రాయలసీమ నుంచి మాత్రమే పార్టీలో సీనియర్లకు జగన్మోహన్ రెడ్డి గౌరవం ఇచ్చారన్నది బహిరంగ రహస్యం. అందులోనూ తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి.. తన సమీప బంధువులకు.. తాను నమ్ముకున్న, తనను నమ్ముకున్న సొంత వారికే ఆయన అండగా నిలిచారు.

పార్టీ బాధ్యతలు కట్టబెట్టారు. బాబాయ్ వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి వారికే ప్రభుత్వం తీసుకునే అత్యంత నిర్ణయాల్లో వారికి భాగస్వామ్యం ఉండేది. ఎలాగూ జగన్ చుట్టూ విజయసాయిరెడ్డి తో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారు ఉండేవారు. పార్టీ అంటే వారు.. వారు అంటే పార్టీ అన్నట్టు ఉండేది. కనీసం రాజశేఖర్ రెడ్డి తో పని చేసిన సీనియర్లు ఉన్నారని గుర్తించేవారు కాదు జగన్మోహన్ రెడ్డి. కానీ కాలం అన్నింటికీ గుణపాఠం చెబుతుంది అంటారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అదే ఎదురైంది.

# వినుకొండ టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు

## కేటాయింపుకు వినతి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి!....



వినుకొండ పట్టణంలోని ఎన్. ఎస్.పి స్థలంలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మంగళవారం టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు కి వినపత్రం అందించారు. వైకుంఠ ఏకాదశి శ్రీ వారిని దర్శించుకున్న అనంతరం టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు ని కలిసి వినుకొండ టిటిడి కళ్యాణమండపం నిధులు కేటాయింపు పై చర్చించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు 3.2 కోట్లు నిధులు కేటాయింపుకు సిఫార్సు చేసినట్లు వివరించారు. కళ్యాణ మండపం నిర్మాణ నిధుల కేటాయింపు అంశాన్ని టిటిడి బోర్డు మీటింగ్లో చర్చిస్తామని చైర్మన్ బిఆర్ నాయుడు హామీ ఇచ్చారు.

# వేమూరు నియోజకవర్గం లో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో – శాసనసభ్యులు నక్కా!..



వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు 2025లో కూటమి ప్రభుత్వం సాధించిన చారిత్రక విజయాలు అంశంపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉ వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ ఆహారం ఉ జీవన భద్రత 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్లకు పైగా భోజనాలు అందించామని,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. నీరు ఉ వ్యవసాయం ఉ పర్యావరణం అమరజీవి జలధార పథకం ద్వారా 1.21 కోట్ల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ?3,050 కోట్ల ప్రాజెక్ట్ రూపకల్పన చేశామని తెలిపారు. హంద్రీనీవా విస్తరణ, పోలవరంఉవెలిగొండ ప్రాజెక్టుల పురోగతితో రాయలసీమకు సాగునీరు అందుతుందన్నారు.

రికార్డు స్థాయిలో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి Rs.8,120

కోట్లు రైతులకు జమ చేశామని వివరించారు.మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పంటలకు Rs.1,100 కోట్లు మద్దతు ఇచ్చామని తెలిపారు.ఎనర్జీ ఉ భద్రత ఉ పాలనవిద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టి యూనిట్ ధరలు తగ్గించే చర్యలు తీసుకున్నామని, క్లీన్ ఎనర్జీకి Rs.3 లక్షల కోట్ల పెట్టుబడులు,20 లక్షల SC/ST కుటుంబాలకు సోలార్ రూఫ్‌టాప్ అమలు చేస్తున్నామని చెప్పారు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోతాయా? షెడ్యూల్ ప్రకారం జరిగే పరిస్థితి లేదా? అందుకు జన గణన కారణమా? పొలిటికల్ వర్గాల్లో ఇప్పుడు అదే చర్చ నడుస్తోంది. తాజాగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనగణన తరువాత ఉ ఒటుందని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది జరిగే అవకాశం లేదని ప్రచారం మొదలైంది. 2027 ప్రథమార్థంలో జరుగుతాయని టాక్ నడుస్తోంది. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించారు. కానీ ఇప్పుడు జనగణన తెరపైకి రావడంతో.. అది పూర్తయిన తర్వాతే ఎన్నికలు అని స్పష్టమవుతోంది.

– 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ముందుగా పంచాయితీ ఎన్నికలు జరగగా.. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చివరిగా మండల, జిల్లా ప్రాదేశికాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు.

–పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరితో గడువు ముగియనుంది. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత మిగతా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది ప్రభుత్వం.

– మార్చి వరకు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లకు గడువు ఉంది. జిల్లా పరిషత్తులకు అయితే జూన్ వరకు గడువు ఉంది.లి ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. అది కొలిక్కి రావాలంటే ఈ ఏడాది డిసెంబర్ పడుతుంది. అందుకే కొత్త జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి అనుకుంటే 2027 వరకు ఆగాల్సిందే.

– ప్రస్తుత జనాభా లెక్కలు 2011 వరకు మాత్రమే ఉన్నాయి.. ప్రతి పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన 2021లో కరోనా కారణంగా జరగలేదు. అందుకే ఇప్పుడు జనగణన పూర్తి చేసే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ పాత జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలకు నిర్వహించాలి అంటే ముందుగా పంచాయతీలను పూర్తి చేస్తారు.

– అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ప్రత్యేక నిధులు వర్తించవు. అదే జరిగితే గ్రామాల్లో మౌలిక వసతులు నిలిచిపోతాయి. అది ప్రభుత్వానికి ఇబ్బంది కరం. అందుకే ఎంత మాత్రం ఎన్నికలు నిర్వహించేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

## గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు!....

–కేక్ కటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సరంఉ2026 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాల అధికారులు, పోలీసు అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలు, పార్టీ నేతలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు




తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు.హ్యాపీ ఉ హెల్తీ ఉ వెల్తీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఈ ప్రయాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నూతన సంవత్సరం రాష్ట్రానికి శాంతి, అభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# టిడిపి గూటికి ఆ మాజీ మంత్రి.. చంద్రబాబు గ్రీన్ సిగ్నల్!



పార్టీకి గుడ్ బై చెప్పారు ఒక మాజీ మంత్రి. అయితే ఏడాది కిందట ఆయన రాజీనామా చేశారు. కానీ ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. ఇష్టమైన పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. మరో పార్టీలో చేరే ఉద్దేశం లేదు. దీంతో గత ఏడాదికాలంగా ఆయన భగీరథ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే అధినేత చంద్రబాబును కలిశారు. కానీ లోకల్ నాయకత్వం నుంచి అభ్యంతరాలు వచ్చాయి. అయితే ఇప్పుడు స్థానిక నేతలను సముదాయించారు చంద్రబాబు. దీంతో ఆ నేతకు పార్టీలో చేర్పించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఆ మాజీమంత్రి తెలుగుదేశం పార్టీలో చేరుతారని సొంత జిల్లాలో ప్రచారం జరుగుతోంది.

-ఏడాది కిందట రాజీనామా..

మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అలానే ఆ పార్టీకి రాజీనామా చేశారు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన తరువాత రాఘవరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. అలా చేరిన క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకత్వం ఆయనకు ఒక హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే దర్శి టికెట్. గతంలో అదే నియోజకవర్గంలో నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అందుకే ఆ టికెట్ తనకు ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ జగన్మోహన్ రెడ్డి అందుకు అంగీకరించలేదు. మొన్నటి ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు అయితే అయిష్టంగానే ఆ పార్టీలో కొనసాగారు రాఘవరావు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయిన వెంటనే రాజీనామా ప్రకటించారు. చంద్రబాబుతో ఉన్న తన పాత సాన్నిహిత్యాన్ని గుర్తు చేస్తూ పార్టీలోకి వస్తానని కోరారు. అయితే స్థానిక నాయకత్వం నుంచి అభ్యంతరాలు ఉండడంతో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చంద్రబాబు తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.

-సీనియర్ మోస్ట్ లీడర్..

ప్రకాశం జిల్లాలో సీనియర్ మోస్ట్ లీడర్ సిద్దా రాఘవరావు. 1999 నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. 2007లో చంద్రబాబు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. 2014లో దర్శి టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచేసరికి తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు రాఘవరావును. ఐదేళ్లపాటు మంత్రి పదవిలో కొనసాగిన ఆయనను 2019 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో ఓటమి ఎదురయ్యేసరికి రాఘవరావు వైయస్సార్ కాంగ్రెస్ ఒత్తిడికి వెనక్కి తగ్గారు. దర్శి టికెట్ హామీతో ఆ పార్టీలో చేరారు. కానీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. పార్టీ ఓడిపోయేసరికి రాఘవరావుకు స్వేచ్ఛ లభించింది. అందుకే ఇప్పుడు మాతృ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నం కూడా ఫలించింది. ఒకటి రెండు రోజుల్లో ఆయన తెలుగుదేశం పార్టీలోకి రావడం ఖాయమని తెలుస్తోంది. కానీ దర్శికి ఇప్పటికే టిడిపి ఇన్చార్జిగా ఉన్నారు గొట్టిపాటి లక్ష్మి. మొన్నటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు రాఘవరావు వస్తుండడంతో లక్ష్మి పరిస్థితి ఏంటి అనేది తెలియడం లేదు. చంద్రబాబు ఇద్దరికీ న్యాయం చేస్తారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# కేంద్ర మంత్రివర్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ బూర్ల రామాంజనేయులు!..

గౌరవ కేంద్ర మంత్రివర్యులు శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి,వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు. మరియు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్.



అనంతరం గౌరవ కేంద్ర మంత్రివర్యులు శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ తో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ తో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్డు,ఫేస్-3 శంకుస్థాపన పనులపై చర్చించిన ఎమ్మెల్యేలు.

# 4వ తేదీన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్కాలర్ షిప్‌ల ప్రదానోత్సవం!




నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సామాజిక అసమానతలను తగ్గించాలంటే విద్య ఒక్కటే మార్గమని, ఈ విద్యను బడుగు ,బలహీన వర్గాలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలతో పాటు సేవా సంస్థలు కూడా ముందుకు వస్తే సమాజాభివృద్ధి వేగం మరింతగా పుంజుకుంటుందని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశం మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2005లో మరో ముగ్గురు తో కలిసి తాను ప్రారంభించిన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఒక లక్ష రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డు డిపాజిట్ గాఉంచి దాని నుంచి వచ్చే వడ్డీని కుల మతాలకతీతంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ రావడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ 20 సంవత్సరాల లో ఫిక్స్ డిపాజిట్ సొమ్ము 2 కోట్ల పాతిక లక్షల రూపాయలకు చేరడం ,అలానే రెండు తెలుగు రాష్ట్రాల నుండి వస్తున్న ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు 2 కోట్ల పది లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఈనెల 4వ తేదీ ఆదివారం గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురంలోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో ఉదయం తొమ్మిది గంటల నుండి జరిగే పేద విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టడంలో భాగంగా సుమారు 500 మంది విద్యార్థులకు దాదాపు 20 లక్షల రూపాయలు స్కాలర్ షిప్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .ఈ విద్యార్థులు పదో తరగతి నుండి నుండి పిహెచ్.డి వరకు తమ విద్యను కొనసాగిస్తున్నారని డాక్టర్ ఈ. వి .నారాయణ తెలిపారు. స్కాలర్ షిప్ ల ప్రదానోత్సవకార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, రాజ్యసభ సభ్యులు శ్రీ పాకా వెంకట సత్యనారాయణ, రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్య ప్రసాద్ , పొన్నూరు ఎమ్మెల్యే శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ,మాజీమంత్రి వర్యులు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మనారాయణ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొంటారన్నారు. డాక్టర్ ఈ.వి .నారాయణ.రిటైర్డ్ ప్రిన్సిపల్ ,టీజేపీస్ కాలేజ్ వ్యవస్థాపకులు ,చైర్మన్ కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్య పురం,

# ప్రభుత్వ రాజముద్రతో ముద్రిత పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ శాసనసభ్యులు నక్కా!....

వేమూరు:- దోనేపూడి గ్రామం వేమూరు శాసన సభ్యులు గౌరవనీయులు నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే ప్రాజెక్టో భాగంగా, కొల్లూరు మండలం ఉ దోనేపూడి గ్రామంలో రీ-సర్వే పూర్తయిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం దోనేపూడి గ్రామం ఉ కోఆపరేటివ్ సొసైటీ వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనంద బాబు గౌరవ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించి రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. పాల్గొన్న ప్రముఖులుడా. వినోద్ కుమార్ ఉ బాపట్ల జిల్లా కలెక్టర్ భావన ఉ బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. రామలక్ష్మ ఉ రెవెన్యూ డివిజనల్ అధికారి, రేపల్లె రీ-సర్వే ప్రాజెక్ట్ ఉ ముఖ్య ఉద్దేశ్యం డ ప్రాముఖ్యత..గత కొన్ని దశాబ్దాలుగా భూముల అమ్మకాలు, కొనుగోళ్లు, వారసత్వ బదిలీలు, రోడ్లుఉకాల్వల నిర్మాణం వంటి మార్పులు జరిగినప్పటికీ, రెవెన్యూ రికార్డులు సమయానుకూలంగా నవీకరణ కాకపోవడం వల్ల సరిహద్దుల గందరగోళం,



విస్తీర్ణాల తేడాలు, భూవివాదాలు, కోర్టు కేసులు పెరిగాయి. ఈ పరిస్థితిని శాశ్వతంగా పరిష్కరించడానికే రీ-సర్వే ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. ప్రపంచ బ్యాంక్, నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం దేశంలో పెండింగ్ కేసుల్లో దాదాపు రెండు మూడవ వంతు భూమి వివాదాలే కావడం,సగటున ఒక్కో కేసు 20 సంవత్సరాల వరకు నడవడం గమనార్హం. ఇది రైతు జీవితం, రాష్ట్ర అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో,భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితులు రికార్డుల్లో అద్దం పడేలా మిర్రర్ ప్రిన్సిపల్ ఆధునిక సాంకేతికతతో రీ-సర్వే నిర్వహించబడింది. 2024 అక్టోబర్‌లో గ్రామసభల ద్వారా 2 లక్షలకు పైగా అభ్యంతరాల స్వీకరణ ప్రతి ఫిర్యాదుపై పరిశీలన, సవరణ చర్యలు మరింత పారదర్శకత కోసం ఏపీ ల్యాండ్ రీసర్వే ప్రాజెక్ట్ ఉ 2025 ప్రవేశం గ్రౌండ్ ట్రూత్, గ్రౌండ్ వాలిడేషన్,సెక్షన్ 9(2) నోటీసులు, మొబైల్ మేజిస్ట్రేట్ విచారణ, అప్పీల్ అనంతరం సెక్షన్ 13 నోటిఫికేషన్ ద్వారా భూమి సరిహద్దులకు తుది రూపం కల్పించబడుతోంది. రైతుకు భూమిపై స్పష్టమైన, చట్టబద్ధమైన హక్కు భూవివాదాల తగ్గింపు రుణాలు, పంటబీమా, సబ్సిడీలు సులభం పారదర్శక రిజిస్ట్రేషన్ విధానం ప్రభుత్వ ప్రాజెక్టులకు వేగం భూమి భద్రత ఉ రైతు భవిష్యత్తు సురక్షతం దోనేపూడి గ్రామం ఉ రీ-సర్వే వివరాలుగ్రామం: దోనేపూడి (590419) రీ-సర్వే విస్తీర్ణం: 2111.648 ఎకరాలు భూమి పార్శిళ్ల సంఖ్య: 1395 (U/S 13 of AP S&B Act, 1923) రాష్ట్ర రాజముద్రతో ముద్రిత పట్టాదారు పాసుపుస్తకాలు: 888 ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలానికి చెందిన కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ / మండల స్థాయి ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# శీతాకాల శాసనసభ సమావేశాలు.. తగ్గిన సీరియస్‌నెస్!



చట్టసభల్లో బలమైన వాణిని వినిపించేందుకు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. అంటే శాసనసభ, శాసనమండలి అన్నమాట. అయితే ఏపీలో మాత్రం చట్టసభల్లో సీరియస్ నెస్ లేదు. రకరకాల కారణాలు చెప్పి సభ్యులు సభకు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో శాసనసభకు రామని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతిపక్షం ఉంటేనే శాసనసభకు ఒక ప్రత్యేకత వస్తుంది. అక్కడ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ప్రజాభిప్రాయం కూడా ప్రతిపక్షం ద్వారా వ్యక్తం అవుతుంది. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో ప్రతిపక్షం అంటూ లేకుండా పోయింది. కేవలం 11 అసెంబ్లీ సీట్లు రావడంతో టెక్నికల్ గా ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా రాలేదు. రాజకీయ ఉద్దేశ్యంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నారు. అయితే గతంలో ఇదే టెక్నికల్ ఇష్యూపై మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయనే ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు దానిని అధిగమించి.

–అన్ని రాష్ట్రాల్లో ముగింపు..అయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాయి. పొరుగున దాయాది రాష్ట్రమైన తెలంగాణలో సైతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఏపీలో మాత్రం సమావేశాలు జరగలేదు. సాధారణంగా నవంబర్ నుంచి జనవరి వరకు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. కానీ ఎందుకో ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జనవరి రెండో వారంలో సమావేశాలు ఉంటాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. స్పీకర్ నుంచి కానీ.. డిప్యూటీ స్పీకర్ నుంచి కానీ ఎటువంటి స్పష్టత లేదు. ఈనెల 18 వరకు ఎలాగూ సంక్రాంతి సెలవులు కొనసాగుతాయి. సమావేశాలు పెట్టడం కుదరదు కూడా. అయితే 25 లోగా సమావేశాలు నిర్వహిస్తారనో ఐదు నుంచి ఆరు రోజులు కొనసాగిస్తారని తెలుస్తోంది.

–గొప్ప గౌరవభావం.గతంలో శాసనసభ అంటే ఒక గౌరవభావంతో చూసేవారు. ఏడాదికి మూడు నుంచి నాలుగు సార్లు శాసనసభ సమావేశాలు జరిగేవి. వేసవి కాల సమావేశాలు, వర్షాకాల సమావేశాలు, చివరిసారిగా శీతాకాల సమావేశాలు జరిపేవారు. అత్యవసర తీర్మానాల కోసరౌ అత్యవసర సమావేశాలు కూడా నిర్వహించేవారు. కానీ ఎప్పుడైతే అసెంబ్లీకి ప్రతిపక్షం బహిష్కరిస్తుందో.. ఆ సీరియస్ నెస్ తగ్గుతూ వస్తోంది. ఇప్పుడు కూడా వైసిపి బహిష్కరించడంతో శాసనసభకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోతోంది.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ!....







వినుకొండ :– విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు అన్నారు శుక్రవారం వినుకొండ పట్టణం 1వ వార్డు పరిధిలోని కళ్యాణపురి కాలనీ మరియు సిద్ధార్థ నగర్‌లలో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, నూతన విద్యుత్ లైన్లను ఆయన ప్రారంభించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లో–వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా రూ.16 లక్షలతో అత్యాధునిక ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. గత పాలకుల హయాంలో విద్యుత్ రంగం కుదేలైందని, సామాన్యులపై భారాలు మోపుతూ గతంలో పలుమార్లు కరెంట్ బిల్లులను విపరీతంగా పెంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , నిశంకర శ్రీనివాసరావు , నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా పోలవరం పనులు పూర్తి కావాల్సిందే, అధికారులు సీఎం ఆర్డర్స్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు నేరుగా పోలవరం వెళ్లారు. ఎరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్‌తో పాటు... కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పర్యవేక్షంచారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న డయాఫ్రమ్ వాల్‌ను కూడా సీఎం తనిఖీ చేశారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ వద్దనే అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ వద్ద అధికారులతో సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్ధసారధి, నాదెండ్ల మనోహర్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లుకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టులో 87 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని... గడువులోగా మిగతా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలన్నారు. పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులపై యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయాలని సూచించారు. పోలవరం ఎడమ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్న సీఎం.. కుడికాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు కూడా నీరు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్టు పనుల్ని తనిఖీ చేస్తానని సీఎం వెల్లడించారు. 88 శాతం పూర్తయిన ప్రాజెక్టు నిర్మాణం గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతున్నాయి. ఈ 18 నెలల కాలంలో 13 శాతం మేర ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 87.8 శాతం మేర జరిగింది. 2014-19 మధ్య కాలంలోనే ప్రాజెక్టులో సివిల్ పనులు 72 శాతం జరిగాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2025 వరకు 5 ఏళ్లలో కనీసం 2 శాతం పనులు కూడా చేపట్టలేదు. ఐదేళ్ల కాలంలో జరిగిన నష్టాన్ని పూరించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు




ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హేనీ క్రిస్టినా గారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ గారు నూతన సంవత్సర కేకులు కత్తిరించారు.

జెడ్పీ సీఈఓ వీర్ల జ్యోతి బస్సు, డిప్యూటీ సీఈఓ సిహెచ్ కృష్ణ, జడ్పీసీసీ ఎ. చంద్రమోహన్ గారు అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ గారు, ఏవో రత్నబాబు గారు తదితరులు నూతన సంవత్సరం గురించి మాట్లాడారు. పలువురు ఎంపీడీవోలు జడ్పిటిసిలు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది అభిమానులు కత్తెర దంపతులకు జిల్లా పరిషత్తు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది కత్తెర దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిసి మిఠాయిలు తినిపించారు

# మోదీ కేబినెట్ ప్రక్షళన ఫిక్స్, ఏపీకి మరో బెర్తు

ఢిల్లీలో ఏపీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్రం ఫిబ్రవరి 1న 2025 -26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. త్వరలో జరిగే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కేంద్ర నాయకత్వం కీలక నిర్ణయాలకు సిద్దమైంది. అందులో భాగంగా మోదీ కేబినెట్ ప్రక్షళన దిశగా అడుగులు వేస్తున్నారు. కొందరు సీనియర్లకు పార్టీ బాధ్యతలు అప్పగించి.. పార్టీ లో కొందరిని ప్రభుత్వంలోకి తీసుకునే ఆలోచన జరుగుతోంది. ఏపీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు పైనా చర్చ జరుగుతోందని తెలుస్తోంది.ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి దక్కనుంది. త్వరలో మోదీ నాయకత్వంలోని బీజేపీ పార్టీ త్వరలో కీలక రాష్ట్రాల ఎన్నికల ను ఎదుర్కోనుంది. ఈ సమయంలోనే కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా బీజేపీ అగ్రనాయకత్వం మిత్రపక్షలతో చర్చిస్తోంది. అందులో భాగంగా ఏపీలో టీడీపీ, జనసేన రెండు పార్టీలు మిత్రపక్షలుగా ఉ ండటంతో.. వారి నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తోంది. దీంతో.. ఇప్పుడు ఏపీ నుంచి కొత్తగా కేంద్రం మంత్రి అయ్యేది ఎవరనే చర్చ మొదలైంది.ఈ నెల 31 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వీటికి ముందే ప్రధాని మోదీ తన కేబినెట్ ను ప్రక్షళన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తో సహ మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతు న్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామైలైకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది.అదే సమయంలో ఏపీ నుంచి రెండు మిత్రపక్ష పార్టీలు ఉండగా.. కేంద్రంలో రెండు మంత్రి పదవులు ఉన్నాయి. ఏపీ బీజేపీ నుంచి ఒకరు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఏపీ నుంచి కేంద్రంలో టీడీపీ నుంచే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు. టీడీపీకి ఒక కేంద్ర మంత్రి, మరొకటి సహాయ మంత్రి పదవి దక్కాయి. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు.కాగా, ఇప్పుడు మారుతున్న సమీకరణాల్లో భాగంగా కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీకి మరో మంత్రి పదవి పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కొత్తగా దక్కే మంత్రి పదవి పైన టీడీపీ, జనసేనలో ఎవరికి దక్కుతుందనేది చంద్రబాబు – పవన్ తీసుకునే తుది నిర్ణయం మేరకు ఉ ంటుందని తెలుస్తోంది. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు కీలకం కానున్నాయి. కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవి తీసుకోవాలని పవన్ తాజా ఆలోచనగా తెలుస్తోంది.జనసేన నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా, అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమా చారం. ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది.



దీంతో, ప్రాంతీయం - సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో సీమ నుంచి రెడ్డి వర్గానికి అవకాశం పైనా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి పేరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా.. రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు పైన చర్చ జరుగుతోంది. రామ్మోహన్ ను విమానయానం నుంచి తప్పించి మరో కీలక శాఖ ఇస్తారని సమాచారం. దీంతో, మరో రెండు రోజుల్లో ఈ మార్పులు.. చేర్పుల పైన అధికారికంగా స్పష్టత రానుంది.

# వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు



గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు, రెడ్డిపాలెం జంక్షన్ చిల్లీన్ ధాబా సెంటర్ వద్ద 41,46,47,48 డివిజన్ల పరిధిలో 69.59 కోట్ల రూపాయలతో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి, శిల్పారామం జంక్షన్ వద్ద 48 కోట్ల రూపాయలతో నిర్వహించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డు 3rd ఫేజ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ల సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ గారు, రాష్ట్ర పుర పాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ గారు, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారు, బూర్ల రామాంజనేయులు గారు, మహమ్మద్ నసీర్ గారు, గళ్ళా మాధవి గారు, జిల్లా కలెక్టర్ శ్రీ. తమీమ్ అన్సారియా గారు, నగర కమీషనర్ పులి శ్రీనివాసులు గారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల గారు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆవకాయ అమరావతి ఉత్సవాలు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండుగ ఏదైనా ఉత్సవాలు మాత్రం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఏపీలో టూరిజాన్ని ప్రోత్సహించడం కోసం టూరిజం శాఖ ప్రత్యేక దృష్టిని సారించింది. ఇందులో భాగంగా సంక్రాంతి పండుగకు ముందు ఆవకాయ అమరావతి ఉత్సవాలు పేరుతో విజయవాడలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడానికి రెడీ అయింది.జనవరి 8నుండి 10వరకు ఆవకాయ అమరావతి ఉత్సవాలు జనవరి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. భవాని ద్వీపం, పున్నమి ఘాట్ ఈ ఉత్సవాలకు వేదికగా మారాయి. రాష్ట్ర పర్యాటక శాఖతో కలిసి టీం వర్క్ ఆర్ట్స్ ఈ మూడు రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనుంది. ఇక ఈ వేడుకలకు ప్రవేశాన్ని పూర్తిగా ఉచితం చేయడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు అన్న అంచనా ఉంది.ఆవకాయ అమరావతి ఉత్సవాలతో వివిధ కళారూపాల ప్రాముఖ్యత చాటి చెప్పే ప్లాన్ ఆవకాయ అమరావతి ఉత్సవాలు వివిధ కళారూపాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా రూపొందించారు. నృత్యం, కవిత్వం, సంగీతం, సినిమా వీటితోపాటు ఫుడ్ ఫెస్టివల్, వర్క్ షాప్స్, సాహిత్య చర్చలు, ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు వంటి అనేక కార్యక్రమాలతో రూపొందించారు. ఆసక్తి ఉన్న ప్రేక్షకులు ఈ ఉత్సవాలను ఆన్లైన్లో చూడ్డానికి అధికారిక వెబ్సైట్లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఉత్సవాలను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు , తొలిరోజు ఇలా ఈ ఉత్సవాలలో భాగంగా జనవరి 8వ తేదీ సాయంత్రం గురువారం నాడు పున్నమి ఘాట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. తొలి రోజు తోలుబొమ్మల ఊరేగింపు, తీన్మార్ డప్పుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. జామ్మర్స్ సంగీత ప్రదర్శన, పున్నమి ఘాట్ వద్ద నిర్వహించే హారతి, హౌస్ బోట్ ప్రారంభోత్సవం, శంఖం, నగారా, డ్రమ్స్ ప్రదర్శనలతో మొదటి రోజు కార్యక్రమాలు ముగుస్తాయి.


# 3వ ప్రపంచ తెలుగు మహా సభలలో పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని స్వాగతం పలికిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా గారు.గుంటూరు శివారు ప్రాంతంలో శ్రీ  సత్య సాయి ఆధ్యాత్మిక నగరి ప్రాంగణం నందు నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభలలో పాల్గొనడానికి వచ్చిన మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఘన స్వాగతం పలికిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా గారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు సీఎం గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# నెల్లూరులో టాటా పవర్ ప్లాంట్. చైనాకు బిగ్ షాక్

ఏపీ పై పెట్టుబడుల వర్షం కురుస్తుంది. కూటమి ప్రభుత్వం ఇందుకోసం సింగిల్ విండో విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిన తర్వాత బడా కంపెనీలు ఏపీకి క్యూ కడుతున్నాయి. ఈ క్రమంలోనే భారత దిగ్గజ కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు తీపి కబురు చెప్పంది. దేశీయ సౌర పరికరాల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు.. చైనా నుంచి దిగుమతి తగ్గించుకోవడానికి భారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పడానికి ప్రతిపాదన చేయగా.. కూటమి ప్రభుత్వం వెంటనే భూ కేటాయింపులు కూడా పూర్తి చేసింది.టాటా పవర్ దేశంలో అత్యంత విశ్వాసం పొందిన సంస్థ. సౌర తయారీ రంగంలో కీలక వ్రైలురాయిగా నిలిచేందుకు భారీ ప్రాజెక్టును ఏపీలో నెలకొల్పేందుకు సిద్ధమైంది. టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు కానుంది. దేశంలోనే అతిపెద్దదైన 10 గిగావాట్ల సామర్థ్యం గల ఇంగాట్, వేఫర్ తయారీ ప్లాంట్‌ను నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయాలని సంస్థ నిర్ణయించింది. సుమారు రూ. 6,675 కోట్లు ప్రాజెక్టు ఇది. సెమీకండక్టర్ చిప్స్, సౌర సెల్స్, సౌర మాడ్యూల్స్ తయారీలో ఇంగాట్లు, వేఫర్లు అత్యంత కీలకమైన ముడి పదార్థాలుగా ఉపయోగపడతాయి.టాటా పవర్ ప్రతిపాదనకు రెడ్ కార్పెట్ పరిచింది ఏపీ ప్రభుత్వం. నెల్లూరులోని ఇఫ్కో కిసాన్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (రాజ్జు) వద్ద మొత్తం 200 ఎకరాల భూమిని వెంటనే కేటాయించింది. ఇందులో 120 ఎకరాలు నేరుగా ప్లాంట్ నిర్మాణానికి.. 80 ఎకరాలను డెవలప్‌మెంట్ కోసం ఉ పయోగించబోతున్నారు. టాటా గ్రూప్ నుంచి మరో కీలక పెట్టుబడిని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం తమకు గర్వకారణమని ఐటీ మంత్రి నారా లోకేష్ కొనియాడారు. ఈ వారం చివర్లో ఈ ప్రాజెక్టుకు మంత్రివర్గ ఆమోదం దక్కబోతుందన్నారు.భారత్ లో సోలార్ పరికరాల తయారీ సామర్థ్యాన్ని పెంచడం, ముఖ్యంగా చైనా వంటి దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ యూనిట్ ద్వారా దాదాపు వెయ్యి మందికి ప్రత్యక్ష జాబ్స్ రాబోతున్నాయి. అంతేకాదు, ఈ ప్లాంట్‌కు అవసరమైన విద్యుత్‌ను పూర్తిగా రెన్యువల్ ఎనర్జీ నుంచే వాడబోతున్నారు. నెల్లూరు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఉన్నందున అక్కడి నుంచే ఈ యూనిట్ కు విద్యుత్ సరఫరా జరగబోతుంది.



# పల్నాడు జిల్లాలో 90 వేలకుపైగా పాస్‌పుస్తకాలు



రైతులకు పాస్‌పుస్తకాలు అందిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్, కలెక్టర్.

**వినుకొండ :** రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ రైతులకు పండుగలా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని నీల గంగవరం గ్రామంలో 'మీ భూమి ఉ మీ హక్కు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జీవీ ఆంజనేయులుతోపాటు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జిడిసిసిబి) చైర్మన్ మ్కున మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డీవో మధులత హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చీఫ్‌విప్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకున్న చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం చేతకాని జగన్ ప్రభుత్వంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి ల్యాండ్ గ్రాఫి యాక్ట్ తెచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22-ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను జాబితాల నుంచి తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని చెప్పారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులను ఆదుకోవడమే చంద్రబాబు పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. అన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసి భూ వివాదాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఐదు కేటగిరీల తొలగింపుతో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. దీనిద్వారా పల్నాడు జిల్లాలో 90 వేలకుపైగా రైతులకు, వినుకొండ నియోజకవర్గంలో 39600 మందికి, వినుకొండ మండలంలో 6775 మందికి రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 1906 తరువాత రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రెవెన్యూ సర్వే నిర్వహిస్తుందని, సర్వేలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. అనంతరం రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జీవీ ఆంజనేయులు, కలెక్టర్ కృతికా శుక్లా పంపిణీ చేశారు. 2085 పాసు పుస్తకాలు పంపిణీ.

**ఈపూరు :** భూ రీ సర్వే ద్వారా భూ వివాదాలకు పరిష్కారం చూపుతూ నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ప్రభుత్వం అందిస్తుందని తహశీల్దార్ ఎ.నళిని అన్నారు. మండలంలోని గుండెపల్లి గ్రామానికి 348, చిట్టాపురం గ్రామానికి 945, వనికుంట గ్రామానికి 792 మొత్తంగా మూడు గ్రామాల్లో 2085 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. శనివారం రెవిన్యూ అధికారులు గుండెపల్లిలో గ్రామసభను నిర్వహించారు. అనంతరం నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు సర్పంచ్ కాసరగడ్డ మల్లికార్జునరావు, తహాశీల్దార్ పంపిణీ చేశారు. చిట్టాపురం గ్రామంలో సర్పంచి గోనుగుంట్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వడ్లమూడి రాఘవయ్య అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, వీఆర్వోలు షేక్ నబి, అశోక్ పాల్గొన్నారు.

# విద్యా పరిమళాలతోనే పల్నాడులో శాంతి



నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఇతర నాయకులు

**మాచర్ల** : విద్యా పరిమళాలు వెదజల్లినప్పుడే పల్నాడులో ఫ్యాక్షన్ అంతరించి, శాంతిని నెలకొల్పబడుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 580కు పైగా మార్కులు సాధించిన 12 మందికి ఒక్కొక్కరికి రూ. 50 వేలు, స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన పావని చంద్రిక, స్టేట్ రెండో ర్యాంకు సాధించిన కావ్యశ్రీకి రూ.లక్ష చొప్పున మొత్తం రూ. 8 లక్షల నగదు ప్రోత్సాహకాలను టిడిపి కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యకు దూరమైన ప్రాంతాల్లో ఫ్యాక్షన్, నక్సలిజం ప్రబలుతోందని, విద్యతోనే యువతను వాటి భారీ నుంచి బయటపడయొచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థి ఉన్నత చదువులకు ప్రోత్సహకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. 8,9 వ తరగతుల్లో మెరిట్ కనబరుస్తున్న విద్యార్థులకు సైతం నగదు పురస్కారాలను అందించి, ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, నియోజకవర్గ పరిధిలోని ఎంఇఒలు ఎ.నరేష్, షేక్ ఖాసిం, హెచ్ఎంలు పాల్గొన్నారు.సమస్యలపై స్పందించకుంటే చర్యలు :ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక నెహ్రూనగర్‌లోని టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ ద్వారా ప్రజల నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. భూ సమస్యలు, పట్టదారు పాసు పుస్తకాలు, నూతన పింఛన్లకు సంబంధించి దాదాపు 30 అర్జీలను ప్రజలిచ్చారు. ఎమ్మెల్యే వీటిని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. గత ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించిన అర్జీలు పరిష్కారం పైనా ఎమ్మెల్యే వివరాలు అడిగారు. అనంతరం 49 మందికి రూ. 64 లక్షల 11 వేలు సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. తహశీల్దార్ కిరణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు_.దుర్గారావు పాల్గొన్నారు.

# వచ్చేనెల 7,8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

**పల్నాడు జిల్లా :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొండవీడు కోట ఖ్యాతి రాష్ట్రం నలుమూలలా వ్యాపించేలా వచ్చేనెల 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలు నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ మేరకు కొండవీడు ఫెస్ట్ నిర్వహణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి, నోడల్ అధికారిగా జిల్లా అటవీ శాఖ అధికారి జి.కృష్ణప్రియను నియమించారు. దీనిపై జిల్లా అధికారులతో నరసరావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. ఉత్సాహపూరిత వాతావరణంలో ఫెస్ట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకుల సంఖ్యకు తగిన విధంగా ఫుడ్ కోర్ట్‌లు, స్టాల్స్, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొండవీడు కోటకు ఫిరంగిపురం, నాదెండ్ల, వంకాయలపాడు నుండి రహదారులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. గత ఉత్సవాల్లో పర్యాటకులను ఆకర్షించిన హెలిరైడ్, బోటింగ్ వంటి కార్యక్రమాలకు అదనంగా కార్యక్రమాలు రూపొందించాలని ఈవెంట్ మేనేజర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్, ఆర్డీవో్.మధులత పాల్గొన్నారు.

# సంక్రాంతికి గోదావరి పిలుస్తోంది - పడవ పోటీలు, ఫుడ్ ఫెస్టివల్..ఈ సారి స్పెషల్ గా.



సంక్రాంతి అనగానే రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దులు, కోడిపందేలు గుర్తొస్తాయి. సంక్రాంతి పండగ వస్తోందంటే గోదావరి జిల్లాల్లో మరీ ముఖ్యంగా కోనసీమలోని పచ్చని పల్లెలన్నీ కొత్తశోభను సంతరించుకుంటాయి. కోడిపందేలు, ప్రభలతీర్థాలు, పిండివంటలు ఎక్కడో ఉన్నవారిని సైతం పండుగకు ఆహ్వానిస్తాయి. ఆత్రేయపురం, ఎస్.యానాం, పిఠాపురాల్లో సంక్రాంతి సంబరాల్ని ఏపీ ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తోంది.డ్రాగన్ పడవ పోటీలు, ఈత, గాలిపటాల పోటీలు, మహిళలకు రంగవల్లుల పోటీలు, కోనసీమ సంప్రదాయ పిండివంటలతో ప్రత్యేక ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహిస్తోంది. సంక్రాంతి సంబరాలకు ప్రభుత్వం రూ. కోటి కేటాయించింది. ఉత్సవాల్ని తిలకించేందుకు రోజూ 10 వేలకుపైగా హాజరవుతారని అంచనా. ఈ నెల 11న ఆత్రేయపురం రేవులోని బొబ్బర్లంక ప్రధాన కాలువలో ఈత పోటీలు నిర్వహిస్తున్నారు. 14 ఏళ్ల వయసు దాటినవారు పోటీల్లో పాల్గొనవచ్చు.కాగా, 12, 13 తేదీల్లో డ్రాగన్ పడవపోటీలు

జరుగుతాయి. ఆత్రేయపురం మెయిన్‌రోడ్డులో ఈ నెల 11న మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నారు. 13న లంక ప్రాంతాల్లో గాలిపటాల పోటీలు జరుగుతాయి. లొల్ల లాకుల వద్ద బోటింగ్, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా ఏర్పాటు చేస్తున్నారు. కాలువల్లో విహరించేందుకు రెండు స్పీడ్ బోట్‌లు, ఒక జెట్‌స్కీ అందుబాటులో ఉంటాయి.



# రైతుల సంక్షమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది



ప్రకాశం:- శుక్రవారం పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర సాంఘిక సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సమస్యల్ని పరిష్క రించడానికి ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తోంది. కొండేపి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేస్తాం అని ఆయన హామీనిచ్చారు. రైతుల సంక్షమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. అలాగే నేడు ఒంగోలులో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్స్



ప్రకాశం:- మంగళవారం మెడికల్ క్యాలెండర్ ని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్స్ ఆవిష్కరించారు. వారితోపాటు ఆ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చావల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ పోకూరి, డాక్టర్ సాత్విక్, డాక్టర్ రాధ, డాక్టర్ శ్రీనివాస్ గోనుగుంట్ల, డాక్టర్ జయవర్ధన్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ భరత్ హాస్పిటల్ జీఎం ఆనంద్, మేనేజర్ ఖాసీం సైదా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాలెడ్జ్ బేస్డ్ సొసైటీ తయారులో యూనివర్సిటీలది కీలకపాత్ర

వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు... సంస్కరణల అంబాసిడర్లు

ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా తయారుచేయడమే మా లక్ష్యం

వైస్ చాన్సలర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి: నాలెడ్జి బేస్డ్ సొసైటీని తయారుచేయడంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి

నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పబ్లిక్ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..విద్యారంగాన్ని నడిపించే నాయకులు, సంస్కరణల అంబాసిడర్లుగా వైస్ ఛాన్సలర్లు పనిచేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గౌరవ గవర్నర్ గారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పుట్టినరోజున కూడా సమావేశానికి హాజరైన గవర్నర్ గారి అంకితభావం అందరికీ స్ఫూర్తి.

**పాదయాత్ర మార్గదర్శనం**

నా సుదీర్ఘపాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ యువతను నేను ప్రత్యక్షంగా కలిసి వారి ఆశలు, ఆకాంక్షలను తెలుసుకున్నాను. వారిలో చాలామందికి సర్టిఫికెట్లు ఉన్నా, ఉన్నతవిద్య పూర్తిచేసి బయటకొచ్చినపుడు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు. విద్యార్థులు, యువత ప్రశ్నలకు జవాబు చెప్పేందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నాను. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిని కలిసినప్పుడు ఆయన ఒక కీలక రాజకీయ ప్రముఖుడు హెచ్ ఆర్ డి శాఖను చేపట్టటం ఇదే మొదటిసారి చూశాను అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగ అభివృద్ధిపై మాకు గల నిబద్ధతకు ఇదే నిదర్శనం .

**5అంశాలపై వీసీలు దృష్టి సారించాలి**

పబ్లిక్ యూనివర్సిటీల బలోపేతానికి ఉన్నత విద్యలో ఐదు అంశాలపై దృష్టిసారించాలని భావిస్తున్నాను.

**మొదటిది –**

బోధన, అవసరాల మధ్య వ్యత్యాసం. ఈరోజు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు నాణ్యతా ప్రమాణాలు లేని విద్య. మన డిగ్రీలకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ తక్కువగా ఉంది. ఇటీవల నేను స్టాన్‌ఫర్డ్ పూర్వ విద్యార్థుల సమావేశానికి వెళ్లగా, స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (వీదీూ ప్రోగ్రామ్ నిర్వహించే సంస్థ) తమ మొత్తం కరికులం మార్పులు చేసింది. నేను ఎంబిఎ చేస్తున్న సమయంలో ఒకసారి



మార్చారు, ఇప్పుడు మళ్లీ పూర్తిగా కొత్త పాఠ్యాంశాల రూపకల్పన చేస్తున్నారు. అందుకే కాలానుగుణంగా పాఠ్యాంశాలు పూర్తిస్థాయిలో మార్పులు చేపట్టడంపై దృష్టి పెట్టాలని వీసీలను కోరుతున్నాను.

**రెండో సవాలు –**

ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు. తగిన ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు లేకపోవడంతో మనం ఇచ్చే డిగ్రీలకు విశ్వసనీయత తగ్గిపోతోంది. పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం అంతంత మాత్రమే ఉండడంతో ఇది మరింత కష్టతరం అవుతోంది.

**మూడో సవాలు –**

ప్రయోజనం లేని పరిశోధనలు. పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. మన సంస్థల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లు బలహీనంగా పనిచేస్తున్నాయి.

**నాలుగవ సవాలు –**

విద్యపై కన్నా అధిక సమయం పరిపాలనా అంశాలపై వెచ్చిస్తున్నారు. మన విద్యాసంస్థల్లో పాలన, నాయకత్వం, అధ్యాపక లోటు వంటి సమస్యలు ఉన్నాయని నాకు తెలుసు. ఈ సమస్యలు మనం తీసుకున్న నిర్ణయాల వల్ల కాకుండా, పాత వారసత్వ నిర్ణయాల కారణంగా వచ్చాయి. అయినప్పటికీ, మనం అకడమిక్ స్టాండర్డ్స్ పై మరింత సమయం కేటాయించాలి. అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచి, మన నిర్ణయాలు పాత పద్ధతులపై కాకుండా డేటా ఆధారంగా ఉండేలా చూసుకోవాలి.

**ఐదవ సవాలు –**

విద్యార్థుల అనుభవంలో సమానత్వం, నిలకడ లోపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మార్గదర్శకత, సంక్షేమం, మానసిక మద్దతు లేమి పెద్ద సవాలుగా ఉంది.

**భవిష్యత్ అవకాశాలపై దృష్టి పెట్టాలి**

ఆర్థిక ఒత్తిడిని అధిగమించేందుకు ఆర్థిక స్వావలంబన వైపు యూనివర్సిటీలు అడుగులు వేయడం కూడా అవసరం. మన విద్యాసంస్థలు ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రతిభను తయారు చేశాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల సిఇఓలలో మన పూర్వవిద్యార్థులు ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం దీనికి ఉదాహరణ. ఈ నెట్‌వర్క్‌ను వినియోగించి ఆర్థిక స్వావలంబనను పెంచడం మన బాధ్యత. అదనంగా ప్రాంతీయ, సామాజిక, లింగ అసమానతలు అనే అంశంపై కూడా దృష్టి పెట్టాలి. ఉన్నత విద్యా వ్యవస్థలో ఈ ఐదు లోపాలు ఉన్నాయి. ఈరోజు జరుగుతున్న వీసీల సమావేశం ఈ ప్రాథమిక అంశాల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

ముఖ్యంగా యువతకు ఏది అవసరం, మనం ఏం నేర్పుతున్నాం అన్న దానిపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశ్రమలతో అనుసంధానం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం. నేను వెళ్లిన ప్రతి విశ్వవిద్యాలయంలో దీన్నే ప్రాధాన్యంగా చెప్పాను. రాబోయే దశాబ్దానికి సరిపోయేలా మన సిలబస్‌లో మార్పులు చేయాలి. ఎందుకంటే నాలెడ్జి చాలా వేగంగా మారుతోంది, రాబోయే 10 సంవత్సరాల్లో వచ్చే ఉద్యోగాలలో 80% ఇప్పటికీ తెలియని రంగాల్లో ఉండబోతున్నాయి. ఇవే మనం ఎదుర్కొనే ఆర్థిక సవాళ్లు.

**పాతపద్ధతులను విడనాడాలి**

ఇందుకోసం మనం యావత్ విద్యా విధానాన్ని ప్రక్షాళన చేయాలి. నాణ్యత కొలమానంగా విద్యార్థి ఏమి అర్థం చేసుకుంటాడు, దాన్ని

ఎలా ఆచరణలో పెడతాడు అనే అంశంపై దృష్టిపెట్టాలి. పాతకాలపు పాఠాలను బోధించడం కొనసాగిస్తే, మనం సమయాన్ని వృథ చేయడం మాత్రమే కాదు ఎ మన పిల్లలకు ద్రోహం చేసినట్లవుతుంది. అందుకే విశ్వవిద్యాలయాలు తమ పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షించి నవీకరించాలి. మల్టీ డిసిప్లినరీ విద్యను స్వీకరించాలి. బోధనను వాస్తవ జీవిత అవసరాలతో అనుసంధానం చేయాలి. ఇది మనందరి సామూహిక బాధ్యత. రెండవ అంశం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం. డిగ్రీలు పనికి గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని తీసుకురావాలి. నేను నా "పాదయాత్రలో" చూసినట్లు, మన సంస్థల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందలేకపోయినా, అమీర్ పేటలో నాలుగు నెలల శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం పొందగలిగారు. అమీర్ పేట ఎక్కడుందో మీ అందరికీ తెలుసు. ఇది మనం పరిష్కరించాల్సిన ప్రధాన అంశం. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు ఎ ఇది మన సంస్థల వైఫల్యం. విశ్వవిద్యాలయాలు విద్య, ఉపాధి మధ్య వారధిగా మారాలి. ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత కోర్సులు, పూర్వ విద్యార్థుల మార్గదర్శకత్వం ప్రధాన పాత్ర పోషించాలి. మూడవ అంశం పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం. ఇది కేవలం పత్రికలలో ప్రచురణల నుండి ప్రయోజనాత్మక పరిశోధనల వైపు మారాలి. పరిశోధన అనేది విశ్వవిద్యాలయ ఆత్మ. విశ్వవిద్యాలయాలు నీటికొరత, వాతావరణ మార్పులు, వ్యవసాయ ఉత్పాదకత, ప్రజారోగ్యం,



పోషకాహార సవాళ్లు వంటి సమస్యలకు పరిష్కారం అందించే సంస్థలుగా మారాలి. ఆవిష్కరణలు, స్టార్టప్స్, పేటెంట్లు, టెక్నాలజీ బదిలీలు విద్యా వ్యవస్థ విస్తరణకు దోహదపడాలి. నాల్గవ అంశం పాలన, నాయకత్వం, బోధకుల ప్రతిభ ప్రభావంతంగా పనిచేస్తుంది.

**విద్యార్థులతో మాట్లాడండి**

విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా సుస్థిరంగా ఉండాలి, వనరులను విభిన్నంగా అభివృద్ధి చేసుకోవాలి, అల్యూమ్నీతో అనుసంధానం ఏర్పరచుకోవాలి. ప్రాంతీయ అభివృద్ధిలో భాగం కావాలి. విద్యార్థుల అనుభవాలను పట్టించుకోని విశ్వవిద్యాలయం అది ఎంత పాతదైనా, ఎంత ˇ ప్రతిష్టాత్మకమైనదైనా సమయానుకూలత కోల్పోతే ప్రమాదకరం. అందుకే నేను వైస్ చాన్సలర్‌లను ప్రతి వారం కొద్ది గంటలైనా విద్యార్థులతో నేరుగా మాట్లాడే "ఓపెన్ హౌను కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నాను. విద్యార్థులతో ఎక్కువ పరస్పర చర్చలు జరగడం అవసరం.ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా మారాలి ప్రపంచ స్థాయి పబ్లిక్ విశ్వవిద్యాలయాలు మన లక్ష్యం. ఇది మన గౌరవ చాన్సలర్ గారు నాకు స్పష్టంగా ఇచ్చిన మార్గదర్శకం. "నాకు ప్రపంచ స్థాయి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కావాలి." మనం అందరం కలిసే దానిని సాధించగలం. మీ స్వతంత్రతను పరిరక్షిస్తాం, ప్రతిభను గుర్తిస్తాం, నేను మా గౌరవ చాన్సలర్ గారికి హామీ ఇస్తున్నాను. ఆయన నాయకత్వంలో మనందరం కలసి రాష్ట్ర పబ్లిక్ విశ్వవిద్యాలయాలను గర్వపడేలా తయారు చేస్తాం. మన సరికొత్త ప్రయాణం ఈరోజు నుంచే ప్రారంభం కావాలి. ఇక్కడ చర్చించిన ప్రతి అంశంలో మీరు విజేతలై తదుపరి సమావేశంలో ఫలితాలు చూపాలి " అని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ .మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు

సద్విమర్శలను స్వాగతిస్తాం.

మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి

ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి

సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్

సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 ఉ సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 ఉ కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డీపీడీపీ

యాక్ట్- 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ ఉ ఫ్రెష్ స్పీచ్ ఒ ప్రైవసీ లపై చర్చించారు.

**మంత్రి లోకేష్ మాట్లాడుతూ..**

ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్ ను అరికట్టాలి,

నిర్ణీత వయసు ఆధారిత సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర,

అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్ గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు.

దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీతో పాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు.

విదేశాల్లో ఉండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక

**నిఘా ఏర్పాటుచేస్తాం.**

ఇందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్రప్రభుత్వం సహయోగ్



ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైనవ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోంది.

ఫలితంగా వెనువెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోంది.

ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి.

ఆస్ట్రేలియా, ఈయు, యుకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు.

హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసునమోదు, చార్జిషీటుకు సమయం పడుతోంది సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది.

నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .

# సంక్రాంతి సంబరాలు కష్టమేనా.. దూసుకొస్తున్న “తుఫాను !




కొత్తఏడాది వేడుకలు పూర్తి అయ్యి సంక్రాంతి సెలబ్రేషన్స్ కోసం ప్రజలు రెడీ అవుతున్న తరుణంలో వాతావరణ శాఖ కీల అలర్ట్ జారీ చేసింది. పండుగ వేళ దక్షణాది రాష్ట్రాలపై వాయుగుండం ముప్పు పొంచి ఉందని ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు మరింత అనుకూలిస్తే ఈ వాయుగుండం తుపానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో పండుగ రోజుల్లో వర్షాలు, ఈదురు గాలులు, సముద్రం అలజడి వంటి పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందనని స్పష్టం చేసింది. దీంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కాగా భూమధ్యరేఖ సమీపంలోని ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బుధవారం నాడు వాయుగుండంగా బలపడగా.. సాయంత్రానికి శ్రీలంకలోని పొట్టువిల్‌కు సుమారు 570 కిలోమీటర్లు, బట్టికోలాకు 620 కిలోమీటర్లు.. తమిళనాడులోని కరైకల్‌కు 990 కిలోమీటర్లు, చెన్నైకి సుమారు 1,140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. భారత

వాతావరణ విభాగం అంచనాల ప్రకారం నేడు ( జనవరి 8, 2026 ) ఈ వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెబుతున్నారు. అనంతరం తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని తెలిపింది. వాయుగుండం తీవ్రత పెరిగితే తుపానుగా మారే ఛాన్స్ ఉందన్నారు. దాంతో శుక్రవారం నుంచి ఆదివారం వరకు శ్రీలంకతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ంది. ముఖ్యంగా తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నీటమునిగే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.వాయుగుండం ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పైనా పడే అవకాశం ఉ ందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ాణపీూ) తెలిపింది. శని, ఆదివారాల్లో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయుగుండం నేపథ్యంలో సముద్రం అలజడిగా మారే అవకాశం ఉ ండటంతో విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులకు ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాధారణంగా డిసెంబర్ 31తో ఈశాన్య రుతుపవనాల సీజన్ ముగుస్తుంది. వాతావరణ శాస్త్రం ప్రకారం జనవరి, ఫిబ్రవరి నెలల్లో బంగాళాఖాతంలో వాయుగుండాలు, తుపాన్లు చాలా అరుదుగా ఏర్పడతాయి. అయినప్పటికీ ఈసారి అసాధారణ పరిస్థితులు కనిపిస్తున్నాయని వాతావరణ నిపుణులు అంటున్నారు. అప్రమత్తత అవసరం.పండుగ వేళ ప్రజలు ప్రయాణాలు, వేడుకల్లో నిమగ్నమయ్యే సమయంలో వాతావరణ మార్పులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సూర్య నమస్కారాలు చేస్తే ఇన్ని లాభాలా..




చాలా మంది ఉదయం వ్యాయామం కోసం జిమ్‌కి వెళ్తుంటారు. అయితే, ఇంట్లో సూర్య నమస్కారాలు చేయడం వల్ల జిమ్‌కి వెళ్లడం కంటే ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని మీకు తెలుసా?. అంతేకాకుండా, సమయం కూడా ఆదా అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ సూర్య నమస్కారాలు చేయడం శారీరక, మానసిక ఆరోగ్యానికి అద్భుతమైన వ్యాయామంగా చెప్పవచ్చు. అయితే, ప్రతిరోజూ సూర్య నమస్కారం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..బరువు తగ్గడం నిపుణుల ప్రకారం, సూర్య నమస్కారాలను వేగంగా చేస్తే ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. ఇది కేలరీలు బర్న్ చేయడంలో సహాయపడుతుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా సూర్య నమస్కారం చేయడం వల్ల అదనపు కొవ్వు తగ్గిపోతుంది. తద్వారా స్థూలకాయం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు.



**రక్త ప్రసరణ**

ఈ ఆసనాలు శరీరమంతా రక్తప్రసరణను మెరుగుపరుస్తాయని నిపుణులు అంటున్నారు. ఇది అవయవాల పనితీరును మెరుగుపరుస్తుంది. మెరుగైన రక్తప్రసరణ, ఆక్సిజన్ ను పుష్కలంగా అందిస్తుంది, దీనివల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ముఖం మెరుస్తుంది.

**రోగనిరోధక శక్తి**

సూర్య నమస్కారాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది సాధారణ వ్యాధులు, వైరల్

ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కలిగిస్తుంది.

మానసిక ప్రశాంతత

శ్వాస నియంత్రణ సూర్య నమస్కారంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా సూర్య నమస్కారం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని.. ఏకాగ్రత, దృష్టి మెరుగవుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఊపిరితిత్తుల పనితీరు మెరుగై శ్వాసకోశ సమస్యలు తగ్గే అవకాశం ఉందంటున్నారు .

**ఆధ్యాత్మిక ప్రయోజనాలు**

సంప్రదాయకంగా సూర్యుడిని శక్తి, ఆరోగ్యానికి మూలంగా భావిస్తారు. సూర్య నమస్కారం అనేది సూర్యుడికి కృతజ్ఞత తెలుపుతూ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను పొందడానికి చేసే భక్తి యోగం. ఇది శరీరాన్ని బలోపేతం చేస్తుంది. మనస్సును ప్రశాంతపరుస్తుంది. ప్రతిరోజూ కొంత సమయం కేటాయించడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# కొత్తగా వచ్చే Nano మైలేజ్ గురించి తెలిస్తే షాక్ అవుతారు..



లక్ష రూపాయలకే కారు అందించిన ఝు కంపెనీని ఎవరూ మర్చిపోరు. అయితే ఈ కారు అనుకున్న విధంగా స్ఫస్ కాలేకపోయింది. దీంతో కొద్ది కాలంలోనే ఉత్పత్తి ఆగిపోయిన ఇది ఇప్పుడు మళ్లీ కొత్త తరహాలో రాబోతోంది. గతంలో కంటే ఇప్పుడు మెరుగైన ఫీచర్లు, సౌకర్యాలతో పాటు మైలేజ్ ఎక్కువ ఇచ్చేయి కారును తక్కువ ధరకే సామాన్యులకు అందించేందుకు కంపెనీ యాజమాన్యం సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రకటించగా.. దీని గురించి తీవ్రమైన చర్చ సాగుతోంది. అయితే లేటెస్టా ఈ కారు ధరపై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. అలాగే ఇందులో ఉండే ఫీచర్ల గురించి తెలుసుకోవాలని చాలామంది అనుకుంటున్నారు. వీరి కోసం ఈ వివరాలు..

ఝు కంపెనీకి చెందిన ఛీుఅశీ ఇప్పుడు కొత్త తరహాలో రాబోతోంది. ఇప్పటికే ఈ విషయాన్ని కంపెనీ ప్రకటించింది. అయితే 2026 సంవత్సరంలో ఎప్పుడైనా ఇది మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందన్న చర్చ సాగుతుంది. ఈ కారులో ప్రధానంగా డిజైన్ గురించి చెప్పుకోవచ్చు. గతంలో వచ్చి నాన్న కంటే ఇప్పుడు పూర్తిగా బాహ్య డిజన్ మారిపోయింది. కొత్త కారు ఎల్ఇడి లాంప్లు, DRL \T అమర్చారు. స్టైలిష్ బాడీ తో పాటు సీటింగ్ కు సరైన పరివాణాన్ని అమర్చారు. కొత్త ఫ్రంట్ గ్రిల్, ఆధునికరించబడిన




బంపర్ చూడవచ్చు. లేటెస్ట్ గా వచ్చే ఈ కారులో ఇంజన్ పనితీరు కూడా మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. ఈ కొత్త కారు 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ తో పనిచేసే అవకాశం ఉంది. ఇది మాన్యువల్ తో పాటు ఆటోమేటిక్ గేర్ బాక్స్ తో పనిచేస్తుంది. దీంతో రోజువారి ప్రయాణికులకు

అనుగుణంగా ఉండే అవకాశం ఉంది. ఈ ఇంజన్ పై లీటర్ ఇంధనానికి 25 కిలోమీటర్ల మైలేజ్ వరకు వెళ్లే అవకాశం ఉంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ దూరం ప్రయాణం చేయాలని అనుకునే వారికి ఈ కారు ఫుల్ సపోర్ట్ గా ఉంటుంది. అంతేకాకుండా బడ్జెట్లో కారు కొనాలని అనుకునే వారికి కూడా సౌకర్యవంతంగా ఉంటుంది.నేటి తరం వారికి అనుగుణంగా ఈ కారులో ఫీచర్లను సెట్ చేశారు. ఇందులో 7 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టం తో పాటు డిజిటల్ ఇన్స్ట్రుమెంటర్ క క్లస్టర్ ఉన్నాయి. చిన్న ఫ్యామిలీ సుదూర ప్రయాణం చేసిఝు ఎలాంటి అలసట రాకుండా ఉంటుంది. ఇది కాంపాక్ట్ కారు అయినప్పటికీ మెరుగైన సేఫ్టీ ఫీచర్లను చేర్చారు. ఇందులో డ్యూయల్ ఎయిర్ బ్యాగ్స్,ాాదీూ, జుదీణ టెక్నాలజీని చేర్చారు. బ్యాక్ సైడ్ పార్కింగ్ సెన్సార్ కూడా ఉన్నాయి.బడ్జెట్లో కారు కొనాలని అనుకునే వారికి ఇది అందుబాటులో ఉంది. ఎందుకంటే దీనిని రూ.3.5 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. తక్కువ మెయింటెనెన్స్ కూడా ఉండడంతో మిడిల్ క్లాస్ పీపుల్స్ ఎక్కువగా ఇష్టపడే అవకాశం ఉంది.

గా ఉన్న శార్దుల్ ఠాకూర్‌కు పిక్కకు గాయమైంది. దీంతో అతడు ఈ టోర్నీకి దూరం కావడంతో కెప్టెన్ బాధ్యతలు ముంబై క్రికెట్ అసోషియేషన్(ఎంసీఏ) అయ్యర్ కు అప్పగించింది.

---

MOVIE BOX

## చిత్రాల్లో సిత్రాలు

## 'దురంధర్' ఫుల్ మూవీ రివ్యూ..బొమ్మ హిట్టా.? ఫట్టా.?

ప్రస్తుతం ఇండియన్ సినిమా ఇండస్ట్రీ లో బాలీవుడ్ తన ఉనికిని చాటుకోవడానికి తీవ్రమైన ప్రయత్నమైతే చేస్తోంది. కారణం ఏంటంటే ఖాన్ త్రయం నుంచి ఇప్పుడిప్పుడే వస్తున్న యంగ్ హీరోల వరకు ఎవ్వరు ఎలాంటి సినిమాలు చేసిన బాలీవుడ్ ఇండస్ట్రీ పూర్వ వైభవాన్ని చాటుకోలేకపోతోంది. ఇక ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోగా మంచి గుర్తింపును సంపాదించుకున్న నటుడు రణ్వీర్ సింగ్.. ఇక ఇప్పుడు ఆయన చేసిన 'దురంధర్' సినిమా భారీ అంచనాల మధ్య ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిందా..ఈ మూవీ ఎలా ఉంది? ప్రేక్షకులకు నచ్చిందా? లేదా అనే విషయాలను మనం ఒకసారి తెలుసుకుందాం రండి..

**కథ**

ఇండియా నుండి పాకిస్థాన్ విడిపోయి సెపరేట్ దేశం మారినపాటికి పాక్ ఇండియా మీద ఎప్పుడు తమ ఆధిపత్యాన్ని చూపించుకోవాలనే ప్రయత్నం చేస్తుంటుంది. కానీ అది ఎప్పుడు వర్కౌట్ కావట్లేదు.. దాంతో ఇండియా లో అల్లర్లు సృష్టించాలనే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది..1999లో జరిగిన ఐసీ 814 విమాన హైజాక్, 2001 లో భారత పార్లమెంట్ మీద ఉగ్ర దాడి తర్వాత భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అజయ్ సన్యాల్ (మాధవన్) ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకుంటాడు. పాకిస్తాన్ లోని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించడానికి దురందర్ అనే పేరుతో ఒక ఆపరేషన్ ను స్టార్ట్ చేస్తాడు.ఇక ఈ ఆపరేషన్ లో భాగంగా పంజాబ్ లో జైలు జీవితాన్ని గడుపుతున్న ఒక వ్యక్తి హంజా (రణ్వీర్ సింగ్) ను సెలెక్ట్ చేసుకుంటారు. ఇక అతన్ని పాకిస్తాన్ కి పంపించి ఆ ఉగ్రవాదులతో పాటు కలిసి తిరిగేలా చేస్తారు..ఫైనల్ గా హంజా ఎవరనే విషయం ఆ ఉగ్రవాదులకు తెలిసిందా? వాళ్ళునతని మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు. హంజా ఉగ్రవాదాన్ని అంతం చేశాడా? లేదా అనేది తెలియాలంటే మీరు ఈ సినిమా చూడాల్సిందే..

**విశ్లేషణ**




డైరెక్టర్ ఆదిత్య ఈ సినిమా కోసం ఎంచుకున్న పాయింట్ బాగుందా..కానీ దానిని ఇంట్రెస్టింగ్ గా ప్రజెంట్ చేయడంలో కొంతవరకు తడబడ్డాడు.. కారణం ఏంటంటే రణ్వీర్ సింగ్ క్యారెక్టర్ లో వేరియేషన్స్ చూపించారు..అయినప్పటికి హీరో ఉగ్రవాదులతో కలిసి ఉండటం వల్ల ఉగ్రవాదుల మీద దాడులు చేస్తున్న హీరో వాటిని ఆపడానికి ట్రై చేయడు. రెహమాన్(అక్షయ్ ఖన్నా) పాకిస్తాన్ లోని కరాచీ ప్రాంతాన్ని ఉగ్రవాదంతో ఎలా అల్లాడిస్తాడు అనేది చాలా బాగా చూపించారు.. ఇక ఇదంతా చూసే ప్రేక్షకులకు హీరో ఏం చేయకుండా ఖాళీగా ఉండటం తో చిరాకు పుడుతోంది. అన్ని ఆపాల్సిన హీరో వాళ్ళతో కలిసి సైలెంట్ గా ఉండటం ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ అవ్వదు.. ఇక దురంధర్ అనే ఆపరేషన్ ను స్మూత్ ఫుల్ గా డీల్ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నప్పటికి హీరో క్యారెక్టరైజేషన్ కొన్ని విషయాల్లో ఓకే అనిపిస్తోంది. అలాగే ఇంటర్వెల్ వరకు సినిమాలో వచ్చే ఏ సీన్ కి పెద్దగా రియాక్ట్ అవ్వడు. అలాగే సెకండాఫ్ లో కొన్ని ఎమోషనల్ సన్నివేశాలు ఓకే అనిపిస్తాయి. ఇక ప్రీ క్లైమాక్స్ లో హీరో ఉగ్రవాదుల మీద దాడి చేసి రక్తపాతాన్ని క్రియేట్ చేసే సీన్ బాగుంటుందా.. అలాగే క్లైమాక్స్ కూడా కన్విన్సింగ్ గా ఉంది. రణ్వీర్ సింగ్ రా అండ్ రస్టిక్ క్యారెక్టర్ ను పోషించి మెప్పించాడు. అతని లుక్స్ కూడా బాగున్నాయి..అక్షయ్ ఖన్నా యాక్టింగ్ చాలా మెచ్యూర్డ్ గా ఉంది. మాధవన్ చాలా డిఫరెంట్ క్యారెక్టర్ ను సెటిల్డ్ గా చేశాడు.. ఇక మ్యూజిక్ ఓకే అనిపించింది.. విజువల్స్ బాగున్నాయి. సీన్స్ కి తగ్గట్టుగానే షాట్స్ ను చాలా గ్రాండియర్ గా డిజైన్ చేశారు..